జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | శనివారం 16 మే 2026 | సంపుటి : 01 | సంచిక :113 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఐదు దేశాల పర్యటనకు ప్రధాని మోదీ

- ఇంధన భద్రత, వ్యూహాత్మక సంబంధాలపై చర్చలు
- ఇంధన భద్రత, వ్యూహాత్మక సంబంధాలు పటిష్ఠం చేసుకునేందుకు కృషి
- ఢిల్లీ నుంచి అబుదాబికి శుక్రవారం బయల్దేరిన ప్రధాని
- యూఏఈ పర్యటన తర్వాత మోదీ మే 15-17 తేదీలలో నెదర్లాండ్స్‌లో పర్యటిస్తారు.
- ఈ పర్యటనలో సెమీ కండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, ఆవిష్కరణలు, రక్షణ రంగం, నీటి నిర్వహణ వంటి రంగాలపై ప్రధాని మోదీ దృష్టి సారించే అవకాశం

## అంగన్వాడీ కేంద్రాల్లో విద్యా విప్లవానికి శ్రీకారం

అంగన్వాడీ కార్యకర్తలే ప్రభుత్వ పథకాల అసలైన బలస్తంభాలు

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి సూర్య కుమారి



**విజయవాడ**

ఆంధ్రలో చిన్నారుల చదువులు (అచ్చ) ప్రాజెక్టుతో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యా విప్లవానికి నాంది పలుకుతుందని మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి తెలిపారు. స్థానిక ఇరిగేషన్ కాంపౌండ్ కార్యాలయంలోని ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ లో అచ్చ (ఆంధ్రాలో చిన్నారుల చదువులు) ప్రాజెక్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి లాంఛనంగా పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. సూర్య కుమారి మాట్లాడుతూ... అంగన్వాడీ కార్యకర్తల సేవలను అభినందిస్తూ, వారి సవాళ్లను, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. రాష్ట్రంలో ఏ పథకం అమలు కావాలన్నా, చిట్టచివరి లబ్ధిదారునికి చేరడంలో అంగన్వాడీ కార్యకర్తలే ప్రధాన భూమిక పోషిస్తారని ఆమె కొనియాడారు. ఎన్టీఆర్ - మిగతా 3లో

# శక్తివంతమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్!



- శ్రీహరి కోట నుంచి అంతరిక్ష శక్తి
- నాగాయలంక నుంచి క్షిపణి శక్తి
- విశాఖ నుంచి నౌకాదళ శక్తి
- త్వరలో బంగారం ఉత్పత్తికి కేంద్రంగా ఏపీ
- అమ్మా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు

**పుట్టపర్తి**

ఆంధ్రప్రదేశ్ శక్తివంతమైన రాష్ట్రం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎందుకంటే శ్రీహరి కోట నుంచి అంతరిక్ష శక్తి, నాగాయలంక నుంచి క్షిపణి శక్తి, విశాఖ నుంచి నౌకాదళ శక్తి, త్వరలో బంగారం ఉత్పత్తికి కేంద్రంగా ఏపీ మారనుందని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో అమ్మా ప్రాజెక్టు సహా ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. డీఆర్డీఓలో భాగమైన ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలోని అడ్వాన్సడ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ - మిగతా 3లో



## 'కుల వ్యవస్థను నిర్మూలించాలన్నదే నా వ్యాఖ్యల ఉద్దేశం

- ఉదయనిధి స్టాలిన్ క్లారిటీ
- సనాతన ధర్మంపై నా వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు
- దేవుడిపై ఉండే నమ్మకానికి తాము వ్యతిరేకం కాదు

## మోదీ సర్కార్ చేసిన తప్పిదానికి ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు

- పెట్రో ధరల పెంపుపై రాహుల్ గాంధీ ఫైర్
- ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి షాక్ ఇచ్చారు
- మిగిలిన వసూళ్లు వాయిదాల పద్ధతిలో జరుగుతాయ్ : రాహుల్ గాంధీ ఎద్దేవా






## ఒంటరిగా వెళ్లి దెబ్బతిన్నాం

- ఆటుపోట్లు తట్టుకుంటేనే పార్టీని నడపగలం
- మంగళగిరిలో ఆత్మీయ సమావేశం నిర్వహించిన పవన్ కళ్యాణ్
- ఎన్నో ఆటుపోట్లు తట్టుకుంటేనే పార్టీని నడపగలమన్న జనసేనాని
- జనసేన పార్టీకి మూలస్తంభం కార్యకర్తలేనని స్పష్టం

3లో

# ఏపీ ఇక అడ్వాన్స్‌డ్ ప్రదేశ్




**పుట్టపర్తి**

అమ్మా ప్రాజెక్టు ఏపీ సహా దేశ రక్షణలో ఓ చారిత్రాత్మక అధ్యాయాన్ని జోడిస్తోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజ కంపెనీలతో పాటు రక్షణ రంగ పరిశ్రమల్ని ఆకర్షిస్తున్న ఏపీ పేరు అడ్వాన్సడ్ ప్రదేశ్ అని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. 5 జనరేషన్ ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల్ని తయారు చేస్తున్న రాయలసీమను మిలటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్సుగా అభివద్ధి చేయాలని ఆయన సూచించారు. రూ.15 వేల కోట్ల విలువైన పెట్టుబడితో ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఆధునిక ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఇలాంటి ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రాలు కేవలం కొద్దిదేశాల వద్ద మాత్రమే ఉన్నాయని.. ఇప్పుడు భారత్ కూడా ఆ సరసన చేరిందని అన్నారు. అమ్మా ప్రాజెక్టుతో తయారైన ఆధునిక యుద్ధ విమానాలు మన రక్షణ శక్తిని చాటేలా మన గగనశక్తిని చాటేలా పుట్టపర్తి నుంచి టేకాఫ్ అవుతాయని కేంద్ర మంత్రి వివరించారు. ఆ తరహా యుద్ధ - మిగతా 3లో



## నీట్ పేపర్ లీక్ కేసు ప్రధాన నిందితుడు అరెస్ట్

- నీట్ పేపర్ లీక్ కేసులో సూత్రధారి గుర్తింపు
- పి.వి.కులకర్ణిని కీలక సూత్రధారిగా సీబీఐ గుర్తింపు
- గత కొన్నేళ్లుగా నీట్ ప్రశ్నాపత్రం రూపొందించే అధికారిక నిపుణుల కమిటీలో సభ్యుడిగా పి.వి.కులకర్ణి



## సోమ, శుక్రవారాల్లో ఆన్‌లైన్ విచారణలు

- సుప్రీంకోర్టు ఇంధన పొదుపు చర్యలు
- ఇంధన పొదుపు చర్యలు చేపట్టిన సుప్రీంకోర్టు
- ఇకపై వారంలో రెండు రోజులు ఆన్‌లైన్‌లోనే కేసుల విచారణ
- విచారణ లింక్‌లను సకాలంలో పిటిషనర్లకు పంపించాలని ఆదేశాలు జారీ

## ఐరాసలో సంస్కరణలు చేపట్టాలి



- భద్రతా మండలిని విస్తరించాలి: భారత్
- ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు ఎప్పుడో జరగాల్సింది
- భద్రతా మండలిని కూడా విస్తరించాలి
- బ్రిక్స్ సదస్సులో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

# ఐరాసలో సంస్కరణలు చేపట్టాలి

ఐక్యరాజ్యసమితితో సహా ప్రపంచ పాలనా సంస్థల్లో అత్యవసర సంస్కరణలు చేపట్టాలని, బహుళపక్ష సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో 'ప్రపంచ పాలన, బహుళపక్ష వ్యవస్థ సంస్కరణలు' అనే అంశంపై సెషన్ నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన జైశంకర్, ఐక్యరాజ్యసమితి మరింత ప్రభా వవంతంగా పనిచేయాలంటే, భద్రతా మండలిని విస్తరిం చడంతో పాటు, సంస్కరణలు చేపట్టడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ స్థాయి సంస్థలు కాలం చెల్లిన నిబంధనలతో పనిచేస్తున్నాయని, అందువల్ల అంతర్జాతీయ ఆర్థిక, వాణిజ్య వ్యవస్థల పునర్నిర్మాణాన్ని భారత్ కోరుకుం టోందని ఆయన అన్నారు. ఈ సమావేశం తర్వాత జైశంకర్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. అందులో పరస్పరం అనుసంధానమైన నేటి బహుళ-ధ్రువ ప్రపంచంలో 'నమ్మకమైన, సంస్కరణలతో కూడిన బహుళపక్ష విధానం' అత్యవసరం అని, బ్రిక్స్ సమావేశంలో దీనిపైనే ప్రధానంగా చర్చించామని అన్నారు. "ప్రస్తుత కాలం ఇస్తున్న సందేశం చాలా స్పష్టం. సహకారం, చర్చలు జరపడం చాలా అవసరం. ఇప్పటికే సంస్కరణలు చేపట్టడం చాలా ఆలస్యమైంది. అందువల్ల ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత, తాత్కాలిక సభ్యదేశాల సంఖ్య పెంచాలి. లేకుంటే ఐరాస ప్రభావం, విశ్వసనీయత చాలా పరిమితంగా ఉండిపోయే అవకాశం ఉంది." ఇక ఐరాస సంస్కరణలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రాత పూర్వక చర్చలు (టెక్స్ట్ బేస్డ్ నెగోసియేషన్స్) తక్షణమే ప్రారంభం కావాలని జైశంకర్ పేర్కొన్నారు. అలాగే బహుళపక్ష అభివృద్ధి బ్యాంకులను మరింత బాధ్యతాయుతంగా, మరింత బలంగా మార్చాల న్నారు. ఇందుకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నిర్మాణంలో అత్యవసర మార్పులు అవసరమని పేర్కొన్నారు. అలాగే వాతావరణ నిధులు (క్లైమేట్ ఫైనాన్స్), అభివృద్ధి నిధుల లభ్యతను పెంచాలని జైశంకర్ కోరారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) కేంద్రంగా పనిచేసే 'నిబంధనలకు కట్టుబ డి, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, అందరినీ కలుపుకు పోయే అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ' ఉండాలని అన్నారు.



### అరాగ్చీతో చర్చలు

బ్రిక్స్ సమావేశాల మధ్యలోనే ఇరాన్? విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్? అరాగ్చీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అరాగ్చీ మాట్లాడుతూ, భారత్? అధ్యక్షతన బ్రిక్స్ సభ్య దేశాల మధ్య మరింత సమన్వయం, విజయాలు సాధించగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికాతో జరిగిన యుద్ధం, కాల్పుల విరమణ పరిస్థితులు, వివాదాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల వివరాలను ఆయన జైశంకర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు హర్మూజ్ జలసంధిలోని తాజా పరిణామాలు, సముద్ర భద్రత, ప్రాంతీయ స్థిరత్వంపై తమతమ అభిప్రాయాలు పంచుకున్నారు.

### ఇరాన్‌తో స్నేహం

ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ వివాదాలకు దౌత్యపరమైన పరిష్కారాలు కనుగొనాలని, వాటికే భారత్ మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. భారత్-ఇరాన్ మధ్య ఎప్పుడూ స్నేహపూర్వక సంబంధాలు ఉంటాయని పేర్కొన్నారు.

### ద్వంద్వ విధానాలపై ఇరాన్ ఆగ్రహం

బ్రిక్స్ సమావేశం రెండో రోజున ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ, ఇరాన్‌లోని పౌరులపై, మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. పౌరులపై దాడులను అంతర్జాతీయ సమాజం ఖండించాలని, ద్వంద్వ విధానాలను వీడాలని ఆయన కోరారు. 'మినాబ్?లో ఒక చిన్నారి ప్రాణం కూడా, ప్రపంచంలో మరెక్కడైనా ఉండే చిన్నారి ప్రాణంతో సమానమని నిరూపించాలి' అని అన్నారు. ఐరాస భద్రతా మండలి సంస్కరణ అనేది ఒక ఐచ్ఛికం కాదు, అది ఐరాస మనుగడకే అత్యంత అవసరమని అరాగ్చీ స్పష్టం చేశారు. "ప్రపంచంలోని అన్ని ఖండాలు, ప్రాంతాలకు నిజమైన ప్రాతినిధ్యం వహించే కౌన్సిల్ మాకు కావాలి. అధికారం కేవలం కొద్ది మంది దుర్వినియోగ, దురాక్రమణ శక్తుల ప్రయోజనాల కోసమే కాకుండా, బాధ్యతాయుతంగా, సమానంగా పంపిణీ చేయబడే మండలి మాకు కావాలి" అని ఆయన అన్నారు. ఈ నిజమైన బహుళపక్ష విధానానికి బ్రిక్స్? కూటమి ఒక వెన్నెముకగా మారగల సామర్థ్యాన్ని కలిగి ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సోమ, శుక్రవారాల్లో ఆన్‌లైన్ విచారణలు

సుప్రీంకోర్టు ఇంధన పొదుపు చర్యలు చేపట్టింది. ఇక నుంచి వారంలో రెండు రోజుల పాటు ఆన్‌లైన్‌లోనే కేసుల విచారణ చేపట్టాలని నిర్ణయించింది. సోమ, శుక్రవారాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసులను విచారిస్తామని తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేశారు. ఆన్‌లైన్ విచారణ కోసం లింక్‌లను సకాలంలో పిటిషనర్లకు పంపించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. విచారణ సమయంలో సాంకేతిక అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్దేశించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపు చేపట్టాలని ప్రధాని మోదీ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈమేరకు సుప్రీంకోర్టు ఇంధన పొదుపు చర్యలు చేపట్టింది. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు సీజేఐ సహా ఇతర న్యాయమూ ర్తులు కార్ పూలింగ్ విధానాన్ని అనుసరించనున్నారు. రిజిస్ట్రీలోని వివిధ విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల్లో 50 శాతం మందికి వారంలో రెండ్రోజుల పాటు వర్క్ ఫ్రం హోం విధానాన్ని సుప్రీంకోర్టు ప్రకటించింది. ఇందుకోసం వీక్లీ రోస్టర్‌ను తయారు చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఇళ్ల నుంచి పనిచేసే వారు ఎల్లప్పుడూ ఫోన్ ద్వారా అందుబాటులో ఉండాలని, అవసరమైతే వెంటనే కార్యాలయానికి రావాల్సి ఉంటుందని తెలిపింది. సంబంధిత అధికారులు తమకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేసేలా నిర్ధారించుకోవాలని రిజిస్ట్రీకి సూచించింది. అయితే, వర్క్? ఫ్రం హోమ్ సమర్థవంతంగా లేదని సంబంధిత రిజిస్ట్రార్ అభిప్రాయపడితే, ఆయా శాఖ లేదా విభాగానికి అటువంటి



ఏర్పాట్లను పరిమితం చేయవచ్చు లేదా సవరించవచ్చునని సర్క్యులర్?లో పేర్కొంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు సుప్రీంకోర్టు ఈ చర్యలు చేపట్టింది.

### ఇంధన సంక్షోభంపై మోదీ సూచనలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం తలెత్తింది. ఈ క్రమంలో భవిష్యత్?లో దేశంలో ఇంధన కొరత తలెత్తకుండా ప్రధాని మోదీ పలు కీలక సూచనలు చేశారు. ఇంధనం పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగులు వర్క్ ఫ్రం హోమ్?కు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అలాగే, ఏడాది పాటు బంగారం కొనవద్దని చెప్పారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఎప్పుడైనా పెరిగే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. చిన్న చిన్న చర్యలతో దేశానికి మేలు చేయవచ్చునని అన్నారు.

### ప్రధాని పిలుపునకు విశేష స్పందన

అయితే, ప్రధాని మోదీ పిలుపునకు విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ సహా పలు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు తమ కాన్వాయ్‌లలోని వాహనాల సంఖ్యను గననీయంగా తగ్గించుకున్నారు. తాజాగా గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రజా రవాణాకు ప్రాధాన్యమిచ్చి, కాన్వాయ్‌ని వాడకుండా రైలులో ప్రయాణించి కురుక్షేత్రకు వెళ్లారు. అనంతరం రైల్వే స్టేషన్ నుంచి సైకిల్ తొక్కుతూ గురుకుల్ చేరుకున్నారు. ఆయన భద్రతా సిబ్బంది సైతం సైకిల్‌పైనే గవర్నర్‌ను అనుసరిస్తూ తమ విధులను నిర్వర్తించారు.

### ఢిల్లీలో వర్క్ ఫ్రం హోమ్

మరోవైపు, ఢిల్లీ ప్రభుత్వం కూడా ఇప్పటికే అనేక పొదుపు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఉద్యోగులకు వారంలో రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ ప్రకటించింది. ప్రతి సోమవారం మెట్రోలో కార్యాలయాలకు రావాలని ఉద్యోగులకు సూచించింది. అధికారుల వాహనాలకు ఇచ్చే పెట్రోల్, డీజిల్‌లో 20 శాతం కోత విధించింది. సీఎం, మంత్రుల కాన్వాయ్‌ని సగానికిపైగా తగ్గించింది. మరోవైపు, ఇంధన ధరల పెంపుపై విపక్షాలు విరుచుకుపడ్డాయి. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించాయి. పెట్రోల్, డీజిల్, గ్యాస్?పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశాయి. అయితే, ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయని ముందుగానే ఊహించామని తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది.

# మోదీ సర్కార్ చేసిన తప్పిదానికి ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు

పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం మోదీ సర్కార్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం చేసిన తప్పునకు సామాన్య ప్రజలు మూల్యం చెల్లించుకుంటున్నారని విమర్శించారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగిపోయాయి. దీనితో ప్రభుత్వ రంగ ఇంధన సంస్థలు ఆ భారంలో కొంత భాగాన్ని వినియోగదారులపైకి నెట్టాయి. దీనితో పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌కు రూ.3 చొప్పున పెరిగాయి. గత నాలుగేళ్లు లేదా అంత కంటే ఎక్కువ కాలంలో ఇంధన ధరలు పెరగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. అయితే దీనిపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్? గాంధీ ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. "మోదీ ప్రభుత్వం తప్పు చేసింది. ప్రజలు మూల్యం చెల్లించుకుంటున్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలపై రూ.3 పెంచి షాక్ ఇచ్చారు. మిగిలిన వసూళ్లు వాయిదాల పద్ధతిలో జరుగుతాయి."

### సీఎన్‌జీ ధరలు కూడా పెరిగాయ్

మరోవైపు ఢిల్లీ, ముంబయి లాంటి నగరాల్లో సీఎన్?జీ ధరలు కూడా కిలోకు రూ.2 చొప్పున పెంచారు. పరిశ్రమ వర్గాల ప్రకారం, ఢిల్లీలో పెట్రోల్ ధర లీటర్?కు రూ.94.77 నుంచి రూ.97.77కు పెరిగింది. లీటర్? డీజిల్ ధర రూ.87.67 నుంచి ఇప్పుడు రూ.90.67కు చేరింది. అయితే రాష్ట్రాలు విధించే 'విలువ ఆధారిత పన్ను'లో ఉన్న వ్యత్యాసాల కారణంగా ఈ ధరలు ఆయా రాష్ట్రాలను బట్టి మారుతుంటాయి. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేశాయి. తర్వాత ఇరాన్ కూడా ప్రతిదాడులకు దిగి, హర్మూజ్ జలసంధిని దిగ్బంధనం చేసింది. దీనితో అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత




కీలకమైన హర్మూజ్ గుండా చమురు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీని ఫలితంగా ప్రపంచ మార్కెట్లో ముడిచమురు ధరలు 50 శాతానికి పైగా పెరిగాయి.

అయితే, పశ్చిమాసియా ఉద్రిక్తతలు వల్ల ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు పెరిగినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశీయ ఇంధన సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా చూసింది. అయితే నాలుగు రాష్ట్రాలు, ఓ కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందువల్లనే కేంద్రం ఇంధన ధరలు పెంచలేదని, దీని వెనుక రాజకీయ ప్రయోజనాలు దాగున్నాయని, అప్పట్లోనే ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీని తర్వాత బంగాల్, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురువేసి, ప్రభుత్వాలను ఏర్పాటుచేసింది. బంగాల్‌లో అయితే మొదటిసారి కాషాయపార్టీ తన జెండాను పాతగలిగింది. అయితే విపక్షాలు అన్నట్లుగానే, అసెంబ్లీ ఎన్నికలు అయిన తర్వాత మోదీ సర్కార్, ఇంధన ధరలు పెంపు నిర్ణయం తీసుకుంది. దీనితో 2022 మే తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు అత్యంత గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి.

### రూ.3 పెంపు సరిపోతుందా?

తాజాగా పెంచిన ధరలు చాలా మంది భారతీయులకు భారంగా మారాయన్నది వాస్తవం. అయితే లీటర్? పెట్రోల్, డీజిల్?పై రూ.3 పెంపు అనేది చాలా ఎక్కువగా అనిపిస్తున్నప్పటికీ, వాస్తవానికి ఇది ఆయిల్? మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీ) భరిస్తున్న నష్టాన్ని తీర్చలేదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, పశ్చిమాసియా ఉద్రిక్తతలకు ముందు ఓఎంసీలు మంచి లాభాల్లో ఉన్నాయి. కానీ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ నష్టాలను భరిస్తూ వస్తోంది. ఈ యుద్ధం ఇంకొన్నాళ్లు కొనసాగితే, ప్రతి కంపెనీ తీవ్రమైన నష్టాలకు, ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది. నిపుణుల ప్రకారం, యుద్ధానికి ముందు బ్యారెల్ ముడిచమురు ధర సగటున 69 డాలర్లుగా ఉండగా, ఈ ఏప్రిల్?లో సగటున 114.48 డాలర్లకు, మే నెలలో ఇప్పటి వరకు సగటున 105.87 డాలర్లకు చేరుకుంది. దీని వల్ల ఓఎంసీలు భారీగా నష్టపోతున్నాయి. ఈ భారీ నష్టాలను పూడ్చుకోవాలంటే, లీటర్? పెట్రోల్ ధర రూ.28లు, లీటర్ డీజిల్ ధర రూ.33 వరకు పెంచితేకాని ఏఎంసీలకు బెనిఫిట్ ఉండదు. అయితే ప్రస్తుత భారత రాజకీయ వాతావరణంలో, ఇంతటి భారీ స్థాయిలో ఇంధన ధరలు పెంచడం సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు.

## నీట్ పేపర్ లీక్ కేసు
## ప్రధాన నిందితుడు అరెస్ట్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీకేజీ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ఒక ప్రొఫెసర్‌ను పుణెలో కేంద్ర దర్యాప్తు బృందం (సీబీఐ) శుక్రవారం అరెస్టు చేసింది. 'మహారాష్ట్రలోని లాతూరు ప్రాంతానికి చెందిన ప్రొఫెసర్ పీవీ కులకర్ణి రసాయన శాస్త్రంలో నిపుణుడు. ఆయన గత కొన్నేళ్లుగా నీట్ ప్రశ్నాపత్రం రూపొందించే అధికారిక నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ఆయన ప్రస్తుతం పుణెలో నివసిస్తున్నారు. నీట్ ప్రశ్నపత్రాలను చూడడానికి ఆయనకు యాక్సెస్ ఉంది. అయినప్పటికీ ఆయన తన సొంత ఇంటిలోనే విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ క్లాసులు నిర్వహించినట్లు సీబీఐ దర్యాప్తులో తెలిసింది' అని సీబీఐ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై ఓ ఉన్నతాధికారి మాట్లాడుతూ, "ఈ కేసులో మరో నిందితురాలైన మనీషా వాఘ్మారే సాయంతో ప్రొఫెసర్ కులకర్ణి 2026 ఏప్రిల్ చివరి వారంలో పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి, తన కోచింగ్ సెంటర్‌లో చేర్చుకున్నారు. తరువాత నీట్-యూజీ పరీక్షలో వచ్చే ప్రశ్నలను, వాటి ఆప్షన్లను, సరైన సమాధానాలను స్వయంగా డిక్టేట్ చేశారు. ఆయన చెప్పిన ప్రశ్నలను విద్యార్థులు తమ నోట్‌బుక్స్‌లో చేతిరాతతో రాసుకున్నారు. మే 3వ తేదీన జరిగిన నీట్-యూజీ అసలు పరీక్ష పత్రంతో ఈ నోట్స్ అచ్చుగుద్దినట్లు సరిపోలింది" అని పేర్కొన్నారు. కాగా, మనీషా వాఘ్మారేను సీబీఐ మే 14న అరెస్టు చేసింది.

## ఐదు దేశాల పర్యటనకు ప్రధాని మోదీ

ఐదు దేశాల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అబుదాబి బయలుదేరారు. మే 15-20 వరకు యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాల్లో పర్యటించనున్నారు. ఆయా దేశాలతో వాణిజ్యం, సాంకేతికత, ఇంధనం, ఆవిష్కరణలు, హరిత వృద్ధి వంటి రంగాలలో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు చర్చలు జరపనున్నారు. అలాగే యూరప్, గల్ఫ్ ప్రాంతాలతో భారత్ సంబంధాలను మరింత పటిష్ఠం చేయనున్నారు. ఆరు రోజుల పాటు ప్రధాని మోదీ విదేశాల్లో పర్యటించనున్నారు.

### యూఏఈతో పర్యటనతో స్టార్ట్

ప్రధాని మోదీ మే 15న యూఏఈ పర్యటనతో తన విదేశీ యాత్రను ప్రారంభిస్తారు. అక్కడ యూఏఈ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌ను కలుస్తారు. నెహ్యాన్‌తో ఇంధన సహకారం, వాణిజ్యం, పెట్టుబడులు, ప్రాంతీయ సమస్యలపై చర్చిస్తారు. యూరప్ పర్యటనకు ముందు మోదీ యూఏఈలో నాలుగు గంటలు యూఏఈలో గడుపుతారు.

### నెదర్లాండ్స్ ప్రధానితో భేటీ

యూఏఈ పర్యటన తర్వాత మోదీ మే 15-17 తేదీలలో నెదర్లాండ్స్‌లో పర్యటిస్తారు. అక్కడ నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో చర్చలు జరపడంతో పాటు, కింగ్ విల్లెం అలెగ్జాండర్, క్వీన్ మాక్సిమాలను కలవనున్నారు. ఈ పర్యటనలో సెమీ కండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, ఆవిష్కరణలు, రక్షణ రంగం, నీటి నిర్వహణ వంటి రంగాలపై ప్రధాని మోదీ దృష్టి సారించే అవకాశం ఉంది. 2017 తర్వాత మోదీ నెదర్లాండ్స్‌లో పర్యటించడం ఇది రెండోసారి.

### స్వీడన్‌లో రెండు రోజులు మకాం

మే 17-18 తేదీలలో ప్రధాని మోదీ స్వీడన్‌లో పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్‌సన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈయూ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌తో కలిసి ఇరు దేశాధినేతలు యూరోపియన్ రౌండ్ టేబుల్ ఫర్ ఇండస్ట్రీలో సంయుక్తంగా ప్రసంగించే అవకాశం ఉంది. అలాగే ఏఐ, వర్ధమాన సాంకేతికతలు వంటి వాటిపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

### నార్వే ప్రధానితో ద్వైపాక్షిక చర్చలు

మే 19న నార్వేలోని ఓస్లోలో జరగబోయే మూడో భారత్-నార్డిక్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. అనంతరం నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్‌లాండ్, స్వీడన్ దేశాల నాయకులు కూడా పాల్గొంటారు. మే 19-20 తేదీలలో ఇటలీలో పర్యటించనున్నారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, ఆ దేశ అధ్యక్షుడు సెర్గియో మట్టారెల్లాలతో మోదీ చర్చలు జరపనున్నారు. స్వచ్ఛ ఇంధనం, రక్షణ, సాంకేతిక రంగాలలో భారత్-ఇటలీ సహకారం పెరుగుతున్న నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యం సంతరించుకుంది.

### మోదీ పర్యటనపై యూఈఏ ఏమందంటే?

అలాగే తమ దేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించడంపై యూఏఈ అంతర్జాతీయ సహకార శాఖ సహాయ మంత్రి రీమ్ అల్ హాషిమీ స్పందించారు. వాణిజ్యం, సాంకేతికతలో భారత్, యూఏఈ ద్వైపాక్షిక సంబంధాలు కొత్త శిఖరాలను అధిరోహిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ పర్యటన పట్ల తాము ఎంతో ఉత్సాహంగా ఉన్నామని చెప్పారు. ఇరు దేశాల సుదీర్ఘ భాగస్వామ్యంలో ప్రధాని మోదీ ఒక కీలక వ్యక్తిగా ఉన్నారని కొనియాడారు.

### ఈ టూర్ భారత్‌కు చాలా కీలకం : ఫియో

ప్రధాని ఐదు దేశాల పర్యటనకు ముందు భారత ఎగుమతి సంఘాల సమాఖ్య (ఫియో) కీలక వ్యాఖ్యలు చేసింది. మోదీ ఈ పర్యటన ఒక కీలకమైన తరుణంలో జరుగుతోందని అభిప్రాయపడింది. ఇది యూరప్, గల్ఫ్ ప్రాంతాలతో దేశ వాణిజ్య, పెట్టుబడి సంబంధాలకు కొత్త ఊపునిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది. యూరప్, గల్ఫ్ ప్రాంతాలతో భారతదేశ ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలకు ఈ పర్యటన చాలా ముఖ్యమైనదని పేర్కొంది. ఇంజినీరింగ్, స్వచ్ఛ ఇంధనం, టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డిజిటల్ ట్రేడ్ వంటి రంగాలలో భారతీయ ఎగుమతిదారులకు ఈ ఉన్నత స్థాయి సమావేశాలు కొత్త అవకాశాలను సృష్టిస్తాయని భావిస్తున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఫియో అధ్యక్షుడు ఎస్‌సీ రల్హాన్ వ్యాఖ్యానించారు. "యూఏఈ, ఈయూ దేశాల నాయకులతో ప్రధాని మోదీ జరిపే ఉన్నత స్థాయి సమావేశాలు విశ్వసనీయ ఆర్థిక భాగస్వామిగా, ప్రపంచ వృద్ధికి కీలక చోదకంగా భారత్ పెరుగుతున్న స్థాయిని నొక్కి చెబుతున్నాయి. ఇంజినీరింగ్, స్వచ్ఛ ఇంధనం, టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డిజిటల్ ట్రేడ్‌తో సహా పలు రంగాలలో భారతీయ ఎగుమతిదారులకు ఈ పర్యటన గణనీయమైన అవకాశాలను సృష్టిస్తుందని భావిస్తున్నాం. భారత్, నార్వే దేశాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సమన్వయం సుస్థిర, హరిత వృద్ధి దిశగా సాగుతోంది. ఇది భారతీయ వ్యాపారాలు, స్టార్టప్‌లు, సాంకేతిక భాగస్వామ్యాలకు కొత్త ద్వారాలను తెరుస్తుంది. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, భారత్-ఈఎఫ్‌టీఏ వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (టీఈపీఏ) ఇటీవలే కుదిరిన నేపథ్యంలో యూరప్‌లో ప్రధాని మోదీ పర్యటించడంతో ఈ టూర్‌కు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. యూఏఈ భారతదేశానికి అత్యంత ముఖ్యమైన వాణిజ్య, పెట్టుబడి భాగస్వాములలో ఒకటి. అలాగే పశ్చిమాసియా, ఆఫ్రికాకు భారతీయ ఎగుమతులకు కీలకమైన ముఖద్వారంగా కొనసాగుతోంది. మోదీ యూఏఈ పర్యటన ఇరుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. యూఏఈలో ఉన్న ప్రవాస భారతీయులు కూడా ఇరుదేశాల మధ్య వ్యాపార సంబంధాలను పెంపొందించడంలో వారధిగా పనిచేస్తున్నారు" అని ఎస్‌సీ రల్హాన్ పేర్కొన్నారు.

## కుల వ్యవస్థను నిర్మూలించాలన్నదే
## నా వ్యాఖ్యల ఉద్దేశం

సనాతన ధర్మాన్ని నిర్మూలించాలన్న వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్న వేళ తమిళనాడు అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, నటుడు ఉదయనిధి స్టాలిన్ వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని, ప్రజలను అగ్ర, నిమ్న కులాల పేరుతో విభజించే వ్యవస్థను మాత్రమే నిర్మూలించాలన్నది తన ఉద్దేశమని పేర్కొన్నారు. ఎవరూ ఆలయాలకు వెళ్లొద్దు అని చెప్పడం తన ఉద్దేశం కాదని వివరించారు. ఆలయాలతో పాటు సమాజంలో ప్రతీ ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఎవరెన్ని విమర్శలు చేసినా తాను భయపడే వ్యక్తిని కాదని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతుంటానని ఉదయనిధి స్టాలిన్ చెప్పారు. పెరియార్, అంబేడ్కర్, అన్నా, కళైంగర్ సిద్ధాంతాల గురించి కూడా తాను అసెంబ్లీలో మాట్లాడానని తెలిపారు. దేవుడిపై ఉండే నమ్మకానికి తాము వ్యతిరేకం కాదన్న ఉదయనిధి, అసమానతలను, అణచివేతను మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. కాగా మంగళవారం అసెంబ్లీలో సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని ఉధయనిధి వ్యాఖ్యానించారు. అది మనుషులను కులం పేరుతో విభజిస్తుందని పేర్కొన్నారు.

# ఒంటరిగా వెళ్లి దెబ్బతిన్నాం

పదవుల కంటే రాష్ట్ర సుస్థిరత, ప్రజల క్షేమం కోసం 2024 ఎన్నికల్లో పొత్తు నిర్ణయం తీసుకున్నట్లు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, కార్యకర్తలతో మంగళగిరిలో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. శస్త్రచికిత్స తర్వాత కోలుకున్న పవన్ మొదటి సారిగా పార్టీ నేతలు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తన అనారోగ్యానికి దారి తీసిన పరిస్థితులపై మాట్లాడారు. సైనస్ సమస్యతో చాలా ఇబ్బంది పడ్డానని కంటి చూపు పైనా అది ప్రభావం చూపటంతో ఆపరేషన్ తప్పనిసరైందని అన్నారు. పర్యటనలకు వెళ్లినప్పుడు అభిమానుల తాకిడి కారణంగా భుజం సమస్య వచ్చిందని తెలిపారు. తన ఆరోగ్యం కోసం ప్రార్థించిన అందరికీ సభా వేదికగా కృతజ్ఞతలు చెప్పారు. 2024లో మనం ఒంటరిగా వెళ్తే బాగుండేదని కొందరు నాయకులు అంటున్నారని సభలో పవన్ ప్రస్తావించారు. అయితే అప్పట్లో చంద్రబాబు వంటి నాయకుడినే జైల్లో పెట్టిన విషయం గుర్తు చేశారు. ఇంకోసారి వైఎస్సార్సీపీ వస్తే ఎవరినీ బతకనిచ్చేవారు కాదని అన్నారు. అందుకే చంద్రబాబు బయటకు రావాలని బలంగా కోరుకోవటంతో పాటు పొత్తు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. పొత్తులో ఇబ్బందులు ఉన్నాయని చిన్నచిన్న సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. అయితే జనసైనికుల ఆత్మగౌరవానికి ఇబ్బంది రానీయనని స్పష్టం చేసారు. తాను త్రికరణశుద్ధితో మద్దతు ఇచ్చానని, అవతలి వైపు నుంచి కూడా అదే కోరుకుంటానన్నారు. ఎన్నో ఆటుపోట్లు తట్టుకుంటేనే పార్టీని నడపగలమని అన్నారు. పక్క రాష్ట్రంలో ఒకరు పార్టీ పెట్టి సీఎం అయ్యారని, తాను కూడా అలా వెళ్తే బాగుండేదని అనేక మంది సలహాలు ఇస్తున్నారని కానీ ఏపీలో పరిస్థితులు వేరనే విషయాన్ని వాళ్లు తెలుసుకోవాలని వ్యాఖ్యానించారు. ఒంటరిగా వెళ్లి దెబ్బతిన్నామని తాను రెండు చోట్లా ఓడిపోయానని చెప్పారు. జనసేన పార్టీకి మూలస్తంభం కార్యకర్తలేనని కుటుంబం నడిపే పార్టీగా ఉండకూడదని కోరుకుంటున్నానని పవన్ అన్నారు. సైనస్ సమస్యతో పాటు భుజం నొప్పి కారణంగా ఇబ్బందులు పడినట్లు పవన్ తెలిపారు. సనాతన ధర్మం నాశనం చేయడం సాధ్యం కాదన్న పవన్: సాధ్యం కాద సహనంతో జీవించే సనాతన ధర్మాన్ని నలిపేస్తాం, నాశనం చేస్తామంటే సాధ్యం కాదని ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. కాలానుగుణంగా సనాతన ధర్మంలోని తప్పుల్ని సరిచేసుని ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో హిందువుల ఓట్ల కోసం మౌనంగా ఉండి గెలిచాక ధర్మాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడతారని తమిళనాడు నేతలనుద్దేశించి వ్యాఖ్యానించారు. భారతదేశ భావజాలాన్ని మార్చాలనుకోవటం హిమాలయాన్ని రాయితో కొట్టడం లాంటిదన్నారు. పండుగలప్పుడు మైకులు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, వినాకయ చవితి పండుగకు సినిమా పాటలు పెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఓట్ల కోసం జనసేన పార్టీ తమ రాజకీయాలు చేయదని స్పష్టం చేశారు. గల్ఫ్ దేశంలో చిక్కుకుపోయిన ముస్లిం మహిళను క్షేమంగా రాష్ట్రానికి తెచ్చానని, మతం గురించి ఆలోచిస్తే అలా ఎందుకు చేస్తానని ప్రశ్నించారు. ఎవరి దైవాన్ని వారు ఆరాధించి ఇతర మతాల్ని గౌరవించాలని, అలా చేస్తే మత ఘర్షణలు తలెత్తవని చెప్పారు. కులాలు, మతాల ప్రస్తావన లేకుండా రాజకీయాలు చేయలేని పరిస్థితి ఉందన్నారు. కొంతమంది నాస్తికులమని చెబుతారు కానీ కులాన్ని మాత్రం వదులుకోరని వ్యాఖ్యానించారు.

దేశం గురించి మనం గొంతెత్తకపోతే ఎలా? అదే విధంగా కులాల వారీగా స్కూళ్లు, హాస్టళ్లు పెట్టి కులాన్ని తీసేసి మాట్లాడాలంటే ఎలాగని ప్రశ్నించారు. తాను ఓ కులంలో పుట్టినంత మాత్రాన అదే కులానికి పరిమితం కానని, ఒక కులానికి, ప్రాంతానికి పరిమితం చేయాలని ప్రయత్నించే వారి కుట్రలు చెల్లవని స్పష్టం చేశారు. రంగా కోసం గొంతు చించుకుంటున్న వారు అప్పుడు ఎందుకు కాపాడుకోలేకపోయారని ప్రశ్నించారు. తనను కాపు కులం మొత్తం అభిమానిస్తే రెండు చోట్ల ఎందుకు ఓడిపోతానన్నారు. డబ్బు, బలవంతంగా చేసే మతమార్పిడులు వద్దని స్పష్టం చేశారు. పర్షియన్లు ఈ దేశానికి వచ్చినప్పుడు పాలల్లో పంచదారలో కలిసిపోతామని చెప్పారని, ఇతర దేశాల ముస్లింల కోసం శ్రీకృష్ణదేవరాయలు మసీదులు నిర్మించి ఇచ్చారని గుర్తు చేశారు. ఇరాన్?లో ఓ నాయకుడు చనిపోతే మచిలిపట్నం, గుంటూరులో ర్యాలీలు జరిగాయని, క్యూబా అధ్యక్షుడిని అమెరికా ఎత్తుకుపోతే ఇక్కడ వామపక్ష నేతలు ఖండించారని, అలాంటప్పుడు మన దేశం గురించి మనం గొంతెత్తకపోతే ఎలాగని ప్రశ్నించారు.

"పక్క రాష్ట్రంలో ఒకరు పార్టీ పెట్టి సీఎం అయ్యారు. తాను కూడా అలా వెళ్తే బాగుండేదని అనేక మంది సలహాలు ఇస్తున్నారు. కానీ ఏపీలో పరిస్థితులు వేరనే విషయాన్ని వాళు తెలుసుకోవాలి. ఒంటరిగా వెళ్లి దెబ్బతిన్నాం. నేను రెండు చోట్లా ఓడిపోయాను. జనసేన పార్టీకి మూలస్తంభం కార్యకర్తలే. కుటుంబం నడిపే పార్టీగా ఉండకూడదు"-పవన్ కల్యాణ్, డిప్యూటీ సీఎం

# కేంద్ర మంత్రివర్గంలో మార్పులు..?

**విజయవాడ :** కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఖాయమని తెలుస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రావడం.. ప్రభుత్వాలు కొలువు తీరడం జరిగిపోయింది. ఇక 2029 సార్వత్రిక ఎన్నికలపై బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ఫోకస్ పెట్టింది. బిజెపితోపాటు ఎన్డీఏ ను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారు. అందుకే కేంద్ర మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్నారు. ఈసారి యువతకు ప్రాధాన్యం ఇచ్చి 2029 ఎన్నికలపై గురిపెట్టనున్నారు. ఎన్డీఏ లోని మిత్రులకు ఈసారి మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారు. ప్రధానంగా ఈసారి జనసేనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఇప్పటికే మంత్రుల పనితీరు నివేదిక ప్రధాని నరేంద్ర మోడీ కి చేరింది. దానికి అనుగుణంగా కొత్తవారికి ఛాన్స్ ఇస్తారు ప్రధాని నరేంద్ర మోడీ. ఈనెల 15న ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. తిరిగి ఈనెల 20న చేరుకోనున్నారు. వచ్చిన వెంటనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం సాగుతోంది. అయితే ఈసారి దక్షిణాది రాష్ట్రాలకు ఛాన్స్ ఇవ్వచ్చు అనే సమాచారం ఉంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యం ఉంటుందని సమాచారం. ఏపీ నుంచి ఈసారి జనసేనకు ఒక మంత్రి పదవి ఇస్తారని తెలుస్తోంది. అప్పట్లోనే జనసేనకు ఒక మంత్రి పదవి ఇస్తామంటే పవన్ కళ్యాణ్ పెద్దగా సుముఖత వ్యక్తం చేయలేదు. అయితే ఈసారి మాత్రం మంత్రి పదవి తీసుకునేందుకు పవన్ కళ్యాణ్ ఆసక్తిగా ఉన్నారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేనకు ఏపీ నుంచి ఒక మంత్రి పదవి ఖాయమని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం ఉంది. తెలుగుదేశం పార్టీ నుంచి



ప్రస్తుతం ఇద్దరు ఎంపీలు కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు. అయితే ఈసారి కింజరాపు రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు ఖాయమని తెలుస్తోంది. టిడిపికి కానీ మరో మంత్రి పదవి ఇస్తే.. హిందూపురం ఎంపీకి కానీ.. చిత్తూరు ఎంపీ కి కానీ ఛాన్స్ ఇస్తారని సమాచారం. రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలనుకుంటే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరును పరిగణలోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు బిజెపి ఎంపీ కి ఛాన్స్ ఇవ్వాలనుకుంటే రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి అవకాశం దొరికే పరిస్థితి కనిపిస్తోంది. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సైతం ఆశావహుడుగా ఉన్నారు.. ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత మంత్రివర్గ విస్తరణ పై ఒక క్లారిటీ వస్తుంది. చూడాలి అవకాశం ఎవరికి దక్కుతుందో..

# గోదావరి జిల్లాల్లో యంగ్ లీడర్లు

**ఏలూరు :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే సభ్యత్వ నమోదును స్పీడప్ చేసింది జనసేన పార్టీ. అయితే అనారోగ్యం, సర్జరీ కారణంగా రెస్ట్ తీసుకుంటున్న పవన్ కల్యాణ్..పార్టీ ఇంచార్జ్‌ల మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జనసేనకు కంచుకోట లాంటి ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయన వ్యూహ రచన చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నియోజకవర్గ ఇంచార్జ్ మార్పుపై పవన్ సీరియస్‌గా ఫోకస్ పెట్టినట్లు టాక్. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో కనీసం ముగ్గురు కొత్త ముఖాలకు..ఈ సారి కొత్తగా ఇంచార్జ్‌లుగా అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి.ముఖ్యంగా గోపాలపురం, చింతలపూడి నియోజకవర్గాల్లో పాత ఇంచార్జ్‌లను మార్చి కొత్త వారికి బాధ్యతలు ఇస్తారని జోరుగా ప్రచారం సాగుతోంది. గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్‌గా ఉన్న సువర్ణరాజును తొలగించి మహిళా నేత ఫాతిమారాణికి అవకాశం ఇవ్వొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అలాగే చింతలపూడి నియోజకవర్గంలో మేక ఈశ్వరయ్యను తప్పించి ఓ ఎన్నారైకి ఇంచార్జ్ పోస్ట్ ఇస్తారని..ఆయన దూకుడుతో పార్టీని పటిష్టం చేసేలా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది.సామాజిక సమీకరణాలతో పాటు, ఈ సారి కొత్త ఇంచార్జ్‌ల ఎంపికలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన అధినేత భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆచంట, తణుకు నియోజకవర్గాల్లోనూ కొత్త ఇంచార్జ్‌ల నియామకంపై జన సైనికులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే పనితీరు బాగున్న వారికే పట్టం కట్టాలని పవన్ గట్టి పట్టుదలతో ఉన్నారట. ఇంచార్జ్‌ల మార్పునకు ప్రధానంగా



రెండు అంశాలను ప్రామాణికంగా తీసుకుంటున్నారట. ఒకటి నియోజకవర్గంలో వారి పనితీరు, రెండోది సభ్యత్వ నమోదులో చూపిన చొరవ. ఎవరు పార్టీ కోసం కష్టపడి జనాల్లోకి వెళ్తున్నారో వారికే బాధ్యతలు దక్కనున్నాయనే ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు ఇప్పటికే నియోజకవర్గాల వారీగా ఉన్న పరిస్థితులను, ఇంచార్జ్‌ల మార్పు అవసరాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారట. పవన్ కల్యాణ్ స్వల్ప అనారోగ్యంతో ఉన్నప్పటికీ, పార్టీ భవిష్యత్తు దృష్ట్యా ఈ కూర్పుపై సీరియస్‌గా చర్చిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న జనసేన, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తన సత్తా చాటాలని భావిస్తోంది. ఈ ప్రక్షాళన ద్వారా క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపి, క్షేత్రస్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడమే పవన్ అసలు లక్ష్యంగా కనిపిస్తోంది. త్వరలోనే ఈ కొత్త ఇంచార్జ్‌ల జాబితాపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## శక్తివంతమైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్!

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టు శిలాఫలకాన్ని ఇరువురు నేతలు ఆవిష్కరించారు. త్రివిధ దళాలకు రక్షణ ఉత్పత్తులను తయారు చేయనున్న కల్యాణీ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ఆధ్వర్యంలోని ఆగ్నేయాస్త్ర ఎనర్జిటిక్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, హెచ్ఎఫ్ సీఎల్ ప్రాజెక్టుల శిలాఫలకాలను కేంద్ర మంత్రితో కలిసి సీఎం ప్రారంభించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులోని డ్రోన్ సిటీలో ఏర్పాటు కానున్న 5 డ్రోన్ తయారీ, టెక్నాలజీ కంపెనీలను కూడా వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...'సత్యసాయి బాబా బోధనలతో ఈ ప్రాంతం నుంచి విశ్వ శాంతికి బాటలు పడ్డాయి. ఇప్పుడు పుట్టపర్తిలో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అడ్వాన్సడ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు రావటం ఎంతో కీలకంగా మారింది. దేశం గర్వించే వ్యూహాత్మకమైన రక్షణ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది. ఆమ్కా ప్రాజెక్టుతో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యసాధనలో ఏపీ ముఖ్యపాత్ర పోషిస్తుంది. భారత రక్షణ రంగాన్ని ఆధునీకరించటంతో పాటు బలోపేతం చేయటంపై ప్రధాని దష్టి సారించారు. ఆధునిక తరం స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేసేలా అవీఇఅ ప్రాజెక్టు ఏర్పాటు అవుతోంది. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటటంలో ఆపరేషన్ సింధూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణ. ఆపరేషన్ సింధూర్ లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారై, టెస్ట్ చేశారు. అవీఇఅ లాంటి ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు. రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాజెక్టు వస్తుంది. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది. అత్యంత వేగంగా ఈ ప్రాజెక్టును సాకారం చేయటంలో రక్షణ శాఖ, కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాయి.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్ అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పార్లమెంట్ సభ్యులు పార్థసారథిస్థానిక శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కందికుంట ప్రసాద్ జిల్లా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఎస్పీ సతీష్ కుమార్పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ జిల్లా అధికారులు పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఏపీ ఇక అడ్వాన్స్‌డ్ ప్రదేశ్

-మొదటిపేజీ తరువాయి

విమానాలను పుట్టపర్తి నుంచి తయారు చేయబోతున్నామని తెలిపారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కూడా రూ.480 కోట్లతో ఆధునిక అటానమస్ అండర్ వాటర్ వ్యవస్థలను, టార్పెడోలను ఉత్పత్తి చేస్తుందన్నారు. ఇప్పటి వరకూ దిగుమతి చేసుకుంటున్న చాలా పరికరాలను కూడా స్వదేశీయంగా తయారు చేసుకోగలమని చెప్పారు. అంతకు ముందు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు సమక్షంలో 7 సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. రూ. 4460 కోట్ల పెట్టుబడులు, 6400 మందికి ఉద్యోగాలు కల్పించేలా ఈ ఒప్పందాలు కుదిరాయి. భారత్ ఫోర్జ్, రఘువంశీ మెషీన్ టూల్స్ , సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ , ఎన్ఐబీఈ గ్రూప్, పీఎంటీ డిఫెన్స్, చక్రవ్యూహ్ డైనమిక్స్ , ఇండస్ బ్రిడ్జ్ వెంచర్స్ సంస్థలు ఈ ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు ఆమ్కా ప్రాజెక్టులో నిర్మితం కానున్న అడ్వాన్సడ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ నమూనాతో పాటు భారత్ డైనమిక్స్ సహా వేర్వేరు సంస్థలు ఏర్పాటు చేసిన మిస్సైళ్లు, హ్యాండ్ గ్రెనేడ్ లు, టార్పెడో నమూనాలు, ఆధునిక తుపాకుల ప్రదర్శనను కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి సీఎం తిలకించారు. శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్య ప్రసాద్, సవిత, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఏపీ సలహాదారు సతీష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో విద్యా విప్లవానికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

జిల్లా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ....అంగన్వాడీ చిన్నారుల కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని రెండు ఆస్పిరేషన్ బ్లాక్స్ (పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం) మినహాయించి, మిగతా చోట్ల అంగన్వాడీల పనితీరులో గణనీయమైన మార్పు కనిపిస్తోందని చెప్పారు. నీతి ఆయోగ్ సహకారంతో వెనుకబడిన బ్లాక్స్‌లో కూడా అభివద్ధి సాధిస్తామని, చిన్నారులు మంచి పౌరులుగా ఎదిగేలా తమ టీం మొత్తం కషి చేస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎమ్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా 55,746 అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, ముందస్తు బాల్య విద్య వంటి సేవలు అందుతున్నాయన్నారు. 1975 లో ఐసిడిఎస్ (ఐఇఈ ) ప్రారంభమైనప్పుడు కేవలం పోషకాహారం అందించడమే లక్ష్యంగా ఉండేదని, ముఖ్యంగా రక్తహీనత ఉన్న మహిళలకు, పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ప్రాధాన్యత ఇచ్చేవారన్నారు. చిన్నారుల్లో 6 ఏళ్ల లోపు 85% మెదడు అభివద్ధి చెందుతుందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. అందుకే శారీరక,మానసిక ఎదుగుదలకు ఈ వయస్సు చాలా కీలకమని ప్రభుత్వం గుర్తించిందన్నారు.

## తల్లికి వందనం పథకం

## 78 లక్షల మంది అర్హులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకానికి సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ ఏడాది సుమారు 78 లక్షల మంది విద్యార్థులను అర్హులుగా గుర్తించింది ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం నిధులు మరికొన్ని రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేందుకు సిద్ధమవుతోంది. 2026 విద్యాసంవత్సరానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారుల జాబితా రూపకల్పన, నగదు జమ ప్రక్రియపై విద్యాశాఖ అధికారులు కసరత్తు వేగవంతం చేశారు. పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో సాగుతున్న ఈ పథకం ద్వారా ఈ ఏడాది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట కలగనుంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా సుమారు 78 లక్షల మంది విద్యార్థులను తల్లికి వందనం పథకానికి ప్రాథమికంగా అర్హులుగా తేల్చారు. పాఠశాలల నుంచి సేకరించిన విద్యార్థుల డేటాను ఇప్పటికే క్రోడీకరించి, తుది వడపోత కోసం క్షేత్రస్థాయి అధికారులకు పంపారు. ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయాల్లోని సంక్షేమ కార్యదర్శులు ఈ వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీ ప్రక్రియలో భాగంగా, విద్యార్థుల హాజరు, కుటుంబ ఆర్థిక స్థితిగతులు, ఇతర అర్హత ప్రమాణాలను సరి చూస్తున్నారు. అనర్హులను తొలగించి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయడమే లక్ష్యంగా ఈ పరిశీలన సాగుతోంది. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అర్హుల తుది జాబితాను విడుదల చేసి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదును విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పాఠశాలలకు వెళ్లడం మానేయకూడదనేది ఈ పథకం ప్రధాన ఉద్దేశం. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపేలా ప్రోత్సహించడానికి, వారి విద్యా అవసరాల కోసం ప్రభుత్వం నేరుగా తల్లుల ఖాతాల్లోనే నగదును జమ చేస్తోంది. రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి, డ్రాపౌట్స్ సంఖ్యను తగ్గించడానికి తీసుకున్న ఒక సామాజిక విప్లవం. తల్లికి వందనం నిధులు ఎటువంటి సాంకేతిక అడ్డంకులు లేకుండా నేరుగా ఖాతాల్లో జమ కావాలి అంటే లబ్ధిదారులు కొన్ని ముఖ్యమైన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మీ బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా ఉంచుకోవాలి. అలా ఉందో లేదో చూడాలి. చాలా కాలం నుంచి లావాదేవీలు జరపని ఖాతాలు ఇన్ యాక్టివ్ అయ్యే అవకాశం ఉంది. విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాకు ఆధార్ నెంబర్ తప్పనిసరిగా లింక్ అయ్యి ఉండాలి. ఎన్‌పీసీఐ మ్యాపింగ్ కీలకమైన అంశం. ప్రభుత్వ పథకాల నగదు డైరెక్ట్‌గా బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అందాలంటే, ఖాతాకు ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పూర్తి అయి ఉండాలి. పాఠశాల రికార్డుల్లో, సచివాలయ డేటాలో విద్యార్థి, తల్లి వివరాలు ఒకే విధంగా ఉండాలి. తల్లిదండ్రులు తమ వివరాలను లేదా ఎన్‌పీసీఐ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో లేదా స్థానిక గ్రామ వార్డు సచివాలయంలో చెక్ చేసుకోవచ్చు. ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఆర్థిక సంవత్సరం ఏపీ ప్రభుత్వం సుమా3రు రూ. 8, 711 కోట్లను విద్యార్థుల కుటుంబాల ఖాతాల్లో జమ చేసింది. ఈ భారీ మొత్తం రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించింది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో లేదా అంత కంటే ఎక్కువ మొత్తంలో నిధుల విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టపోలీసుబందోబస్తు

**అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** బందోబస్తులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ శ్రీకాకుళం నరసన్నపేట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16వ తేదీన నరసన్నపేటలో పర్యటించనున్న నేపథ్యంలో, పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు మరియు పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ బందోబస్తులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి సమగ్రంగా బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సెక్టార్‌కు తగినంత సంఖ్యలో సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద నిర్ణీత సమయానికి హాజరై ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. హెలిప్యాడ్ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకల సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు. సభా ప్రాంగణానికి వచ్చే వీవీఐపీ, వీఐపీ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాలకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని, ఇతర వాహనాలు కూడా కేటాయించిన ప్రదేశాల్లో క్రమబద్ధంగా పార్కింగ్ చేయించేలా చూడాలని తెలిపారు ప్రజలు మరియు కార్యకర్తల ప్రవేశ, నిష్క్రమణను క్రమ బద్ధంగా నిర్వహించాలని, సెక్టార్ ఇన్‌చార్జ్ అధికారులు తమ పరిధిలోని సిబ్బందితో సమన్వ యం చేసుకుంటూ ఎటు వంటి అవాంఛనీయ సంఘ టన లకు తావు లేకుండా బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తిం చాలని సూచిం చారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టా లని, అవసరమైన చోట రోప్ పార్టీలు, రూఫ్ టాప్, స్పెషల్ పార్టీలు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.



పటిష్ట భద్రతా ఏర్పాట్లు ముఖ్యమంత్రి పర్యటన భద్రత కోసం జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో ముగ్గురు అదనపు ఎస్పీలు, ఎనిమిది మంది డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులతో కలిపి సుమారు 1,500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనంగా రోప్ పార్టీలు, స్పెషల్ పార్టీలు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను మోహరించి పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు, డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు వ్యక్తిగత వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఎస్ ఎం ఎ ఎం 2025-26 చిన్న, సన్న కారు ఎస్సీ, ఎస్టీ రైతులకు రాయితీపై వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నామని మండల వ్యవసాయ అధికారి కే సింహాచలం తెలిపారు. ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు పవర్ స్ప్రేయర్లు , నూర్పిడి యంత్రాలు, పవర్ విదర్లు ట్రాక్టర్లు, పవర్ టిల్లర్స్, ట్రాక్టర్ తో నడుచు కల్టివేటర్లు రోటవేటర్లు బ్లేడ్లు అంబాట్లతో ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్న కారు, మహిళా రైతులకు 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. ఇతర రైతులకు 40 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఆన్‌లైన్లలో హెచ్ టి టి పి ఎస్// ఇఎస్ఇఇడి. ఏపి. జిఒవి. ఇన్/ఎఫ్ఎం / వెబ్ సైట్ లో ఈనెల 19 లోగా నమోదు చేసు కోవాలని తెలిపారు. దరఖాస్తులు నమోదు పూర్తయిన తరువాత ఈ నెల 23 నుంచి 25 వరకు లాటరీ పద్ధతిలో రైతులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. అలాగే కౌలు రైతు కార్డు పొందిన కౌలు రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ లో అవగాహన లేని వారు సమీప రైతు సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ: ఖరీఫ్-2026 సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని మండల వ్యవసాయ అధికారికే సింహాచలం తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. పచ్చిరొట్ట పంటలకు ఉపయోగించే కట్టెజనుము, జీలుగా విత్తనాలు అవసరమైన రైతులు తమ రైతు సేవా కేంద్రాలలో వి ఏ ఏ /వి హెచ్ ఏ ఎంపీఈవో లను సంప్రదించి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఈ విత్తనాలను రైతులకు 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు. 10 కేజీల జీలుగా విత్తనాల కోసం రైతులు రూ.800 చెల్లించాల్సి ఉండగా, 10 కేజీల కట్టెజనుము విత్తనాలకు రూ.770 చెల్లించి పొందవచ్చని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాల వినియోగం ద్వారా నేల సారవంతత పెంపొందించుకోవడానికి చాలా ఉపయోగమని చెప్పారు ముఖ్యంగా వరి, మొక్కజొన్న తదితర పంటల సాగుకు ముందు పచ్చిరొట్ట పంటలను సాగు చేయడం



వల్ల భూమి నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి రైతు ఈ ప్రభుత్వ రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం చాలా ఉపయోగమని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి






**లక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రంలో 'కిశోరీ వికాసం' సమ్మర్ మేళా**

**లైంగిక పునరుత్పత్తి, హెచ్.ఐ.వి వ్యాధులపై అవగాహన**

**ఎటపాక, మే 15 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని లక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రంలో 'కిశోరీ వికాసం' సమ్మర్ మేళా కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ యువకులకు లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం మరియు హెచ్.ఐ.వి వంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్‌వాడీ టీచర్ తలారి వీరమ్మ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో యువత తమ ఆరోగ్యంపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా కిశోర బాలికలు, యువత ఎదుర్కొనే శారీరక మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అపరిమితమైన ఆకర్షణలకు లోనుకాకుండా, ప్రాణాంతక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆమె కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యల నుండి దూరంగా ఉండవచ్చని అవగాహన కల్పించారు. హెచ్.ఐ.వి వ్యాప్తి చెందే మార్గాలు మరియు నివారణోపాయాల గురించి యువతకు వివరించారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన పోషక విలువలున్న ఆహారం గురించి చర్చించారు. ఈ సమ్మర్ మేళా కార్యక్రమంలో లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా కేంద్రాల సహాయకులు, పెద్ద సంఖ్యలో యువతీ యువకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. యువత అడిగిన పలు సందేహాలను అంగన్‌వాడీ సిబ్బంది నివృత్తి చేశారు.

# గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ యం.లక్ష్మీదేవి పనితీరు అమోఘం

**కమిషనర్ సత్కరించిన జనవిజ్ఞాన వేదిక హరి ప్రసాద్ యాదవ్**

**గుంతకల్లు మే 15 (ప్రజా జ్యోతి):** శుక్రవారం ఉదయం గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం నందు జనవిజ్ఞాన వేదిక నాయకులు గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ యం.లక్ష్మీదేవిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తక్కువ కాలంలోనే గుంతకల్లు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో కమిషనర్ పాత్ర కీలకమైనది అని తెలిపారు. వారు పట్టణా భివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతర పర్యవేక్షణ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ ప్రణాళికాబద్ధమై న అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, సుందరీకరణ మరియు మెరుగైన మౌలిక సదుపాయాల (సిసి రోడ్లు, డ్రైనేజీ) కల్పనలో కృషి చేస్తూ మున్సిపల్ వనరులను సద్వినియోగం చేస్తూ అభివృద్ధి పనులను వేగవం తం చేస్తూ ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా



తీర్చిదిద్ద డం, కొరకు పార్కులు, తాగు నీటి సరఫరా, పారిశు ధ్యం వంటి అంశాలపై అహర్నిషలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు నారాయణ స్వామి, చంద్రశేఖర్, కృష్ణ సింగ్, సుధాకర్, లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి బలం అన్న ఎమ్మెల్యే ఎంజీఆర్




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.పాతపట్నం** నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో క్యాడర్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్యకర్తలే పార్టీ బలానికి మూలస్తంభాలు ఎమ్మెల్యే ఎంజీఆర్ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లను ముందంజలో ఉంచి వారికి పదవులు కట్టబెట్టిన పార్టీ తెలుగుదేశం. నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్యాడర్ మీటింగ్‌లో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలకు చేర్చాలని సూచించారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల కృషి వలననే భవిష్యత్తులో పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. అలాగే, నాయకత్వంపై విశ్వాసం ఉంచుకుని సమిష్టిగా ముందుకు సాగితే పార్టీకి విజయాలు ఖాయం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించాలని సూచించారు. "ప్రజల మద్దతే పార్టీకి ప్రాణం... కార్యకర్తలే ఆ బలానికి ఆధారం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాతపట్నంలో ప్రజాదర్బర్



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో' 'ప్రజాదర్బార్" నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ఎమ్మెల్యే ఎంజీఆర్ వీలున్నంత వేగంగా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ,ఈ దర్బార్ కు సంబందించి 35 వినతులు రెవెన్యూ,సీఎంఆర్ఎఫ్,పెన్షన్,త్రాగునీరు,రహదారులు తదితర సమస్యలపై ప్రజలు నుంచి నేరుగా వినతులు స్వీకరించి తక్షణమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇక మీదట తరచూ ప్రజా దర్బార్ లను నిర్వహించడం జరుగుతుందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## మాదిగల ఇళ్ల పై బుల్డోజర్ దాడులు

## అమానుషం కె.వి.పి.యస్




**మే 15 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** భీమవరం నియోజకవర్గం వీరవాసము మండలం మత్స్యపురి గ్రామం లో మాదిగల ఇళ్ల పై 14 వ తేదీన గురువారం అర్ధరాత్రి సమయంలో బుల్డ్ోజర్ దాడులు చేయడం అమానూ షమైనదని అలాగే పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజ కవర్గంలో ఉరణుదురు గ్రామం లోని దళితుల ఇళ్లపై బుల్డోజర్ విధ్వంసం దుర్మార్గపు చర్య రెండు నియోజ కవర్గాలలో 150 సంవత్సరాలుగా నివసి స్తున్న దళితులకు మరియు మాదిగలకు నిలువ నీడ లేకుండా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్ చేశారు. వెంటనే ఇక్కడ అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్.దేవసయం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్స్యపురి గ్రామంలో దాదాపుగా 150 సంవత్సరాల నుండి 200 మాదిగ కుటుంబాలు నివశిస్తున్నాయని, వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అర్ధరాత్రి సమయంలో బుల్డోజర్ తో దాడులు చేసి వారి నివాసాలను తొలగించడం అనేది దుర్మార్గపు చర్య అని,అనేకమంది నివాసితులకు గాయాలు అయ్యాయని ఇటువంటి చర్యలు అనునవి జీవించే హక్కు పై దాడిచేయడమే అవుతుందని పెర్కోనారు. ఇప్పటికైన ప్రభుత్వ పాలకులు ఈ సంఘటన పై విచారణ చేపట్టి దుర్మార్గపు అధికారుల పై చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కె.వి.పి.యస్.ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

# రెండు పూటల ఫేస్ ఫోటో విధానాన్ని రద్దు చేయాలి

**కూలీ రూ.600కు పెంపు**

**-- సీఐటీయూ, గిరిజన సంఘం డిమాండ్**

**కూనవరం, మే 15 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పనుల్లో అమలు చేస్తున్న రెండు పూటల ఫేస్ ఫోటో విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ, గిరిజన సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా రోజువారీ కూలీని రూ.600కు పెంచాలని కోరారు. కూనవరం మండల పరిధిలోని రేగులపాడు, బురదగూడెం గ్రామాల్లో సీఐటీయూ, గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన నాయకులు, మే 24, 25, 26 తేదీలలో రంపచోడవరం లో జరిగే గిరిజన రేలా ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కూలీలకు వారం వారంగా వేతనాలు చెల్లించాలని, ఆలస్యంగా చెల్లించిన సందర్భాల్లో చట్టప్రకారం వడ్డీతో సహా చెల్లించాలని వారు కోరారు. మాండ్ దేస్ తగ్గడానికి ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవోలను బాధ్యులను చేయడం సరికాదని విమర్శించారు. పని ప్రదేశాల్లో గతంలో ఉన్నట్లుగా టెంట్లు, మజ్జిగ, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని, పారలు, గడ్డపలుగులు, తట్టలు వంటి పనిముట్లు ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పాయం సీతారామయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు తెల్లం తమ్మయ్య మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు వారం రోజులైనా, కొందరికి నెలలు గడిచినా వేతనాలు అందకపోవడంతో పనులు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. సమస్యలను పరిష్కరించకుండా కింది స్థాయి ఉద్యోగులను బాధ్యులను చేయడం సిగ్గుచేటని విమర్శించారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలు బయటకు వెళ్లవద్దని సూచించే అధికారులు, అదే సమయంలో కూలీలు ఎండలో పని చేసి ఫోటోలు తీసుకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చెల్లిస్తున్న సుమారు రూ.300 కూలీతో జీవన వ్యయం భరించడం అసాధ్యమని, కనీసం రూ.600 చెల్లించాలని కోరారు. రెండు పూటల ఫేస్ ఫోటో విధానాన్ని వెంటనే రద్దు చేయాలని,



లేనిపక్షంలో కూలీలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి. రామారావు, గుండం బాబూరావు, రైతు సంఘం నాయకులు మేకల నాగేశ్వరావు, బుచ్చయ్య, అనిల్, ప్రసాద్, రామకృష్ణ, దేశయ్య తమ్మయ్య, బుచ్చిరాజు, రాము, కన్నయ్య, రామయ్య, అలాగే రేగులపాడు గ్రామానికి చెందిన బొగ్గా రామారావు, గుండం బాబురావు, బొగ్గ అనిల్, బొగ్గ ప్రసాద్, బొగ్గ రామకృష్ణ, బొగ్గ రాముడు, బట్ట శివ, కుర్సం ప్రసాద్, తుర్రం దేశయ్య, పూనెం బుల్లమ్మ, బొగ్గ లత, బొగ్గ శ్రీను, బొగ్గ రామయ్య, బంటు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది: సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ. నల్లప్ప

**గుంతకల్లు మే 15 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11 నుండి 14 వరకు పట్టణంలోని పలు వార్డులలో పోరుబాట పేరుతో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర బృందానికి ప్రజలు విన్నవించు కున్న సమస్యలను శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్న కార్యక్రమం చేపట్టి మున్సిపల్ కమిషనర్ కి ప్రజలు ఇచ్చిన అర్జీలు సిపిఎం పార్టీ తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాకు ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఓ.నల్లప్ప మాట్లాడు తూ మండుటెండలో నాలుగు రోజులు పాటు ప్రజా సమస్య లను తెలుసుకుంటూ పాదయాత్ర చేసిన గుంతకల్లు సిపిఎం పట్టణ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు ఆయన తెలిపారు. అనంతరం ప్రత్యక్షంగా నేను 10 వ వార్డు 11వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ వార్డులలో సమస్య తీవ్రంగా ఉన్నాయి ఎక్కడికక్కడ మురికి కాలువ లు నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నది. మరి ఇక్కడ సంబంధిత అధికారులు వార్డు ల్లో పని చేస్తున్నారా లేదా అని ఆయన ప్రశ్నించారు. అదే విధంగా పట్టణంలో అన్ని వార్డుల్లో పేదలు ఎక్కడైతే నివసిస్తున్నారో ఆ ప్రాంతాలు అన్నిచోట్ల ఇదే పరిస్థితి ఉందని పాదయాత్ర బృందం తెలియజేసింది. పారిశుద్ధ్య సమస్య పరిష్కరించాలంటే తక్షణం కార్మికుల సంఖ్యను ప్రభుత్వం పెంచాలి .పెంచి వార్డుకి నలుగురు కార్మికుల ను పెడితే పారిశుధ్యం మెరుగుపడుతుంది అప్పుడే ప్రజ ఆరోగ్యం కాపాడినవారు అవుతారని తెలిపారు. అదే విధంగా మంచినీరు వారానికి ఒకసారి వస్తున్నాయి అని ప్రజలు వాపోతున్నారు. అవి కూడా రంగు మారి దుర్వాసన వస్తున్నాయి అని ఆవేదనతో చెబుతున్నారు. వారానికి ఒక్కసారి కాకుండా రోజు మార్చి రోజు అనగా రెండు రోజులకు ఒకసారి అయినా నీరు వదిలితే అన్ని విధాలుగా ఉపయోగించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా కాలువ లు రోడ్లు లేని చోట వెంటనే వేయాలని. గత 30 .40 సంవత్సరాల కిందట వేసిన రోడ్లు కాలువలు శిథిలమైనవి చాలా ఉన్నాయి వాటిని తొలగించి కొత్తగా కాలువలు రోడ్లు వేయాలని కాలనీవాసు లు కోరుతున్నారు. మరియు సిఐటియు కాలనీలో గత 30 సంవత్సరాల నుంచి పేద ప్రజలు దినకూలి చేసుకుం టూ జీవనం చేస్తున్నారు. అక్కడ మౌలిక సదుపాయా లు సంపూర్ణంగా లేవు రోడ్లు కాలువలు వేయాలని మంచి నీటి పైప్లైన్ వెయ్యాలని అదే విధంగా ఇళ్లకు ఇంటి గుత్తలు వెయ్యాలని కాలనీ వాసులు కోరుతున్నారని పాదయాత్ర బృందం తెలియజేసింది. కావున ప్రభుత్వము మరియు మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి సమస్యలను



పరిష్కరించాలని సిపిఎం పార్టీగా కోరుతున్నాము లేని పక్షంలో దశలవారు ఉద్యమా లు ఉధృతంగా చేపడుతామ ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కసాపురం రమేష్, జగ్గిలి రమేష్, రంగమ్మ, సురేంద్ర, పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్లా, జ్యోతి, శాషా, ఆటో యూనియన్ నాయకులు శివ, శాఖ కార్యదర్శులు తిమ్మప్ప, ఉల్లిగప్ప, ఖాదర్, ప్రసాద్, సుగుణ, ప్రభావతి, రామయ్య, రాము, మస్తాన్, ఈరన్న, భాష, రాజేష్ పలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత - సైబర్ నేరాలపై గ్రామస్థాయిలో అవగాహన

**బాపట్ల మే 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పిట్టలవానిపాలెం మండలం భవనంవారిపాలెంలో అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, నిజాంపట్నం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ల సమన్వయంతో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చందోలు ఎస్సై శివకుమార్ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని లింకులు, ఓటీపీలు, ఫోన్ కాల్స్ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు బీమా, సామాజిక భద్రత పథకాలపై వివరించారు. 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల వారికి ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పీఎం ఎస్బిఐ) ద్వారా కేవలం రూ.20 ప్రీమియంతో ప్రమాద బీమా సదుపాయం లభిస్తుందని తెలిపారు. అలాగే 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబివై) ద్వారా రూ.436 ప్రీమియంతో సహజ మరణ బీమా వర్తిస్తుందని చెప్పారు. ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతా అవసరమని, ఖాతాలు లేని వారు తప్పనిసరిగా జనధన్ ఖాతాలు ప్రారంభించుకోవాలని సూచించారు. అదేవిధంగా 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల వారికి అటల్ పెన్షన్ యోజన ఎంతో ఉపయోగకరమని, 60 ఏళ్ల తర్వాత పెన్షన్ రూపంలో ఆర్థిక భద్రత లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చిరసాని గోవిందరెడ్డి, సెక్రటరీ కుర్రి శ్రీనివాసరెడ్డి,



ఎంపీటీసీ దొంతి రెడ్డి, సింధు, కోటిరెడ్డి, కలకోట చక్రధర్ రెడ్డి, కొల్లి ఉదయ భాస్కర్ రెడ్డి ఉపాధి మెట్లు మరియు కూలీలు, టెక్నికల్ అసిస్టెంట్ జెవి శివయ్య, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలికల ఉజ్వల భవిష్యత్తుకే 'కిశోరి వికాసం'

**ఎటపాక ఐసీడీఎస్ సీడీపీఓ అరుణ**

**తోటపల్లిలో బాలికలకు అవగాహన సదస్సు**

**ఎటపాక, మే 15 (ప్రజాజ్యోతి):** బాలికలు శారీరక, మానసిక మార్పులపై సరైన అవగాహన కలిగి ఉన్నప్పుడే తమకు ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించుకునే సామర్థ్యం ఏర్పడుతుందని ఎటపాక ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ అరుణ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తోటపల్లి అంగన్వాడీ కేంద్రంలో 'కిశోరి వికాసం' కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల, గ్రామం మరియు సమాజంలో బాలికలు ఎదుర్కొనే వివిధ సామాజిక అవసరాలు, సవాళ్లపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా 11 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికల్లో చోటుచేసుకునే శారీరక మార్పులు, ఆరోగ్య పరిరక్షణ, చట్టపరమైన హక్కులు మరియు భద్రత అంశాలపై స్పష్టమైన మార్గదర్శనం అందించారు. కిశోరి వికాసం అంటే కేవలం చదువు మాత్రమే





కాదని, శారీరక, మానసిక, భావోద్వేగ మరియు సామాజిక అభివృద్ధి సమగ్రంగా జరగడం అని ఆమె వివరించారు. రక్తహీనత నివారణకు ఐరన్ సమృద్ధిగా ఉండే పోషకాహారం తీసుకోవడం అవసరమని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మానసిక ఒత్తిడి లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో ఎదగడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధ, అంగన్వాడీ టీచర్లు జి. సుశీల, జి. పద్మావతి, సిహెచ్. శైలజ, కె. సుశీల, డి. విజయలక్ష్మి, ఎ. పార్వతి, ఎం. నాగమణి పాల్గొన్నారు. తోటపల్లి గ్రామానికి చెందిన బాలికలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అయ్యా మహాప్రభో ఉదిరిపికొండ తండా కు తాగునిరు ఇవ్వండి

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ఉదిరిపికొండ తండాలో తాగు నీరు లేకా చాలా ఇబ్బంది పడుతున్నాం మూడేళ్ల నుంచి తాగునీటి కష్టాలు తీరలేదు దాదాపుగా ఒకటిన్నర కిలోమీటర్ నుంచి తాగునీటిని తీసుకురావాల్సి వస్తుంది అని ఉదిరిపికోశీడ తాండ వాసులు వాపోతున్నారు కావున జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మాకు తాగు నీరు ఇవ్వాలని వాపోతున్నారు. లేకపోతే సోమవారం కలెక్టర్ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని వాపోయారు.



## విద్యుత్ అధికారులు మాకు సరైన సమయం కు కరెంట్ ఇవ్వండి

ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో శ్రీనివాస్ నాయుడు కూడేరు మండలం మరుట్ల 2 వ కాలనీ లో 33 కెవి విద్యుత్ లైన్ ఓవర్ లోడ్ తక్కువ గా ఉండడం తో నిన్న ఉదయం 7.35 ఏ ఎం కి పోయి సాయంత్రం 5.00 పి ఎం కి వచ్చింది కావున విద్యుత్ సకాలం కి ఇచ్చి మా బత్తాయి తోటలను కాపాడాలని మరుట్ల గ్రామ రైతులు వాపోతున్నారు. లేకపోతే విద్యుత్ యస్ ఈ ఆఫీస్ దగ్గరికి పోయి ధర్నా నిర్వహిస్తాము అని వాపోయారు.



## వర్షం కోసం రైతన్నల ఎదురుచూపులు

**అడుగంటుతున్న భూగర్భ జలాలు ఆందోళనలో అన్నదాతలు**

**ఆకాశం వైపు ఎదురుచూస్తున్న రైతన్నలు**



**ప్యాపిలి , మే 15 (ప్రజాజ్యోతి):** ఈ ఏడాది ఎన్నడూలేని విధంగా వర్షాలు కురవకపోవడంతో రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న రైతులకు చినుకు కూడా కనిపించ కపోవడంతో సాగు పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటి పోతుండటంతో బోర్లు ఎండిపోవడం, చెరువులు నీరులేక వెలవెలబోవడం రైతుల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ సాగు ప్రారంభించాలా వద్దా అనే సందిగ్ధంలో రైతన్న లు ఉన్నారు. పెట్టుబడులు పెట్టినా పంటలు నిలబ డతాయో లేదోనన్న భయంతో పలువురు రైతులు సాగుకు దూరమవుతున్నారు. మరోవైపు మండుతున్న ఎండలతో భూములు పూర్తిగా ఎండిపోయి పగుళ్లు పడుతున్నాయి. మరోపక్క మూగజీవాల పరిస్థితి. కూడా దయనీయంగా మారింది. పశువులకు మేత, తాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. పచ్చిక బయళ్లు ఎండిపోవడంతో పశువుల పోషణ భారంగా మారిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరువు పరిస్థితులను గుర్తించి రైతులకు తక్షణ సహాయం అందించాలని, పశువులకు. మేత కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతన్నలు కోరుతు న్నారు. ఊరిస్తున్న మేఘాలు నేల రాలని చినుకు అలాగే త్వరగా వర్షాలు కురిసి పంటలు బాగ పండాలి అని అన్నదాతలు దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు.

## మినీ మహానాడు కు సర్వం సిద్ధం

**స్థలాన్ని పరిశీలించిన టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**




**హోళగుంద, మే 15,ప్రజా జ్యోతి న్యూస్ –** హలహార్వి మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన "మినీ మహానాడు" కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ వైకుంఠం జ్యోతి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మినీ మహానాడు నేపథ్యంలో హలహార్వి మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఏర్పాట్లలో పాల్గొంటున్నారు. మినీ మహానాడుకు భారీ సంఖ్యలో జనసమీకరణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు రాకుండా స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభా ప్రాంగణం, విఐపి వేదిక, కార్యకర్తల కోసం కేటాయించిన గ్యాలరీలు మరియు దూరప్రాంతాల నుండి వచ్చే వాహనాల పార్కింగ్ స్థలాలను నిశితంగా పరిశీలించి, అధికారులకు, కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వచ్చే కార్యకర్తలకు తాగునీరు, ఇతర కనీస సదుపాయాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పార్టీ శ్రేణులకు, వాలంటీర్లకు వైకుంఠం జ్యోతి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి ఈ 'మినీ మహానాడు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకుంఠం పిలుపునిచ్చారు.

# కిషోర్ బాల బాలికల సాధికారత మనందరి బాధ్యత





**కూనవరం, మే 15 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో సీడీపీఓ వి. మల్లిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిషోరి వికాసం--2026 వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ శిక్షణ కార్యక్రమాలు మే 1 నుంచి జూన్ 11 వరకు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మే 15న.శుక్రవారం కోతులగుట్ట ఎంపీపీ స్కూల్ ఆవరణలో కిషోర్ వికాసం కార్యక్రమం జరిగింది. బోదునూరు, పైదిగూడెం, చిన్న ఆర్కూరు గ్రామాల్లో కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కిశోర్ బాలికలకు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలు -- ఆత్మగౌరవం, నిర్ణయాలు తీసుకునే శక్తి, ఆలోచన--చర్యల సమన్వయం, భావోద్వేగ నియంత్రణ, సమస్య పరిష్కారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, బాల్య వివాహాలు, లైంగిక వేధింపుల నివారణ వంటి కీలక అంశాలపై చర్చించారు.అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ ఏ. నయోమి రాణి, కిషోర్ బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా విఫలం

**: మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి**

**గుంతకల్లు మే 15 (ప్రజా జ్యోతి):** రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వ పాలనలో గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా విఫలం చెందిందని వైకాపా గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుంతకల్లు నియోజకవర్గంలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గుంతకల్లు నియోజకవర్గంలో పాలన పూర్తిగా నిర్వీర్యమైం దని, ప్రజలు భయాందోళన లకు గురవుతున్నారని అన్నారు. నేరాలు,అక్రమాలు పెరిగిపోవడంతో నియోజక వర్గం జంగిల్ రాజ్‌ను తలపి స్తోందని విమర్శించారు. ఇటీవల గుంతకల్లు మున్సి పాలిటీ పరిధిలోని రిజర్వాయ ర్‌లో ఒక మృతదేహం లభించ డం అత్యంత ఆందోళనకర విషయమని పేర్కొన్నారు. ఈ ఘటనతో పట్టణ ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యా రని, ప్రజల ప్రాణాలు, రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మున్సిపల్ పాలన పూర్తిగా క్షీణించిందని, ప్రజలకు కనీస భద్రత మరియు మౌలిక సదుపాయా లు అందించడంలో సంబంధి త అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చట్టవ్యవస్థను పటిష్టం చేసి, ప్రజలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలమైతే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమా లను మరింత ఉధృతం చేస్తామని వై. వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాజినేయులు, మాజీ కౌన్సిలర్లు లింగన్న, కుమారి, రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు బాబురావు, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షు లు రంగనాయకులు, యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసీత్, మైనారిటీ సీనియర్ నాయకులు నూర్ నిజామి,ఆర్ డి జె బాషా తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి అవకాశం కల్పిస్తాం నాటుసారా తయారు చేయకండి






**ప్యాపిలి మే 15 ప్రజాజ్యోతి** జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా వారి ఆదేశముల మేరకు నవోదయం 2.0 కార్యక్రములో భాగముగా ఈ రోజు ప్యాపిలి మండలంలోని సీతమ్మ తాండాలో నాటుసారా తయారీపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పునరావాసం కొరకు రెవెన్యూ, పోలీస్ , పంచాయత్ రాజ్, హార్టీకల్చర్, అగ్రి కల్చర్ , నాబార్డ్ , నైపుణ్యాభివృద్ధి సంస్థ, చైల్డ్ వెల్ఫేర్, డ్వామా, డిఆర్డిఏ, ×జణూ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సీతమ్మ తాండా గ్రామములో ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ మరియు ఉపాధి పథకాలపై విస్తృత అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా స్వయం ఉపాధి పథకాలు, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు మరియు ఇతర ఆదాయ వనరుల సృష్టి అవకాశాలపై వివరాలు తెలియజేసాము, అలాగే యువత క్రీడల వైపు మక్కువ చూపాలని, యువతను సంఘాలుగా ఏర్పాటు చేసి గ్రామములో నాటు సారా తయారీ మానుకొనుటకు వారిలో మార్పు తీసుకొని రావటానికి దోహదపడాలని యువతకు పిలుపునివ్వడం జరిగినది. నాటుసారా తయారీ వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండి, చట్టబద్ధమైన ఉపాధి మార్గాలను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. సంబంధిత శాఖల సమన్వయంతో అర్హులైన కుటుంబాలకు అవసరమైన, రుణ సౌకర్యాలు మరియు ఇతర సహాయ చర్యలు అందించేందుకు చర్యలు చేపడుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జ× ఎమ్. లక్ష్మణ దాసు, ప్యాపిలి వీ=ూ, భారతి గారు, రాచర్ల ూ× రమేశ్, ఎక్సైజ్ ూ× ఓ. సోమశేఖర్ రావు, ూ× పి. దౌలత్ ఖాన్, ణ=ణూ అధికారి శివ నాయక్, ప్యాపిలి హార్టీకల్చర్ అధికారి కళ్యాణి గారు, ×జణూ సూపర్వైసర్, లక్ష్మీనారాయణమ్మ, పీూణూ అధికారి ప్రభాకర్, డోన్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి, పుల్లా రెడ్డి, , చెన్నయ్య , పంచాయత్ సెక్రెటరీ, ప్రశాంత్ , తదితర అధికారులు మరియు సీతమ్మ తండా గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అడుగంటుతున్న శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులు..!!



**నంద్యాల( శ్రీశైలం) ప్రజాజ్యోతి :మే=15** తెలుగు రాష్ట్రాల్లో సాగు, తాగునీటికి కీలకమైన శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు అడుగంటుతున్నాయి. శ్రీశైలంలో గరిష్ఠ సామర్థ్యం 215.81 టిఎంసిలు కాగా ప్రస్తుతం 39.2 టిఎంసి ల నీరు ఉంది. ఇక డెడ్ స్టోరేజీ 810 అడుగులకు గానూ 817.7 అడుగుల నీటి నిల్వలున్నాయి. అటు సాగర్లో 312.05 టిఎంసిలకు గానూ 157.42 టిఎంసి ల నీరు ఉంది. డెడ్ స్టోరేజీ 510 అడుగులు కాగా 524 అడుగులకు చేరింది. ఇక పులిచింతలలో 32.42టిఎంసి (45.77 టిఎంసి)ల నీరు ఉంది..!!

## రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్ లక్ష్మీరాజు




**హొళగుంద, మే 15, ప్రజా జ్యోతి న్యూస్: -** మండల కేంద్రంలోని రేషన్ షాపులను తహశీల్దార్ లక్ష్మీరాజు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని రేషన్ షాప్ నెంబర్ :- 1324006 సందర్శించిన తహశీల్దార్, అక్కడ స్టాక్ రిజిస్టర్లను, నిల్వ ఉన్న సరుకులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్డుదారులకు ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణంలో నాణ్యమైన బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులను నిర్ణీత సమయంలోగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు.తూకంలో తేడాలు వచ్చినా, పంపిణీలో అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రేషన్ షాపుల పనితీరుపై ప్రజలు సంతృప్తిగా ఉండాలని,ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని రేషన్ షాపుల డీలర్లకు సూచించారు.ఈ తనిఖీల్లో తహసిల్దారు లక్ష్మీ రాజుతో పాటు సీనియర్ అసిస్టెంట్ మహేష్ పాల్గొన్నారు.

## ఐబి కార్యాచరణ ప్రణాళిక




**నంద్యాల (కోవెలకుంట్ల) ప్రజాజ్యోతి :మే=15** శుక్రవారం నాడు గౌరవ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఐబి నాయక్ సార్ విజన్ బిల్డింగ్ లో భాగంగా, కోయిలకుంట్ల మండలం లోని గ్రామ ఐఖ్య సంఘాల నుండి సంత్సరం యొక్క కార్యాచరణ ప్రణాళిక కు సంబందించి క్రింది అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది (1)ఆరోగ్యం (2)విద్య (3)వ్యవసాయం మరియు పశుపోషణ, వైద్యం (4)సుస్థిర జీవనోపాదులు (5)సామర్థ్యల పెంపు (6)ఆస్తుల కల్పనా (7)ప్రవర్తన లో మార్పు (8)సామజిక భద్రత అంశాల పైన విఒఇసిమరియు విఓఎలకు మరియు సిసిలకు శిక్షణ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో గౌరవ డిఫిఎంబిఎల్ రంగారావు సార్, ఎల్ సిరవి కుమార్ సార్ మరియు ఎపిఎంశేఖర్, సిసీలు రవి, గోపాల్, నిర్మల, క్రిష్ణ మూర్తి పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**: ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**



**హోళగుంద/ఆలూరు,మే 15, ప్రజా జ్యోతి న్యూస్ -** దివ్యాంగుల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం ఆలూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన అర్హుడైన దివ్యాంగుడికి వైకుంఠం జ్యోతి చేతుల మీదుగా మూడు చక్రాల స్కూటర్ (ట్రై సైకిల్) ను అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా, స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం తోడ్పాటునందిస్తుందని అన్నారు. దివ్యాంగుల ముఖాల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వాహనాన్ని అందుకున్న లబ్ధిదారుడు పార్టీ నాయకత్వానికి, వైకుంఠం జ్యోతి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 7 కోట్ల 48 లక్షల నిదులతో నిర్మించిన విస్తరణ రహదారీ



**నంద్యాల (శ్రీశైలం) ప్రజాజ్యోతి:మే=15** శుక్రవారం నాడు మహానంది దేవస్థానం - బోయలకుంట్ల మెట్ట వరకు రూ.7కోట్ల 48 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన విస్తరణ రహదాని గౌరవ రాష్ట్ర ఆర్.అండ్.బి, పెట్టుబడుల శాఖా మంత్రి శ్రీ బిసి జనార్ధన్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి అంతకు ముందు శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి శ్రీ బిసి జనార్ధన్ రెడ్డి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ కార్యక్రమంలో ఆర్ ఢబి అధికారులు పాల్గోన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం





ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి కార్యక్రమం

**హోళగుంద/ఆలూరు, మే 15, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ నిరంతరం శ్రమిస్తుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి అన్నారు. ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించిన వైకుంఠం జ్యోతి, వాటిని సునీచితంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక, వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజా పక్షాన పోరాడుతుందని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా కల్పించారు. మరింత మెరుగైన, అభివృద్ధి పథంలో దూసుకుపోయే ఆలూరు నియోజకవర్గం కోసం మనమందరం కలిసికట్టుగా అడుగులు వేద్దాం అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పర్చూరులో వైద్య వసతుల విస్తరణకు ఎమ్మెల్యే ఏలూరి కృషి



15 ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు రూ. 2.66 కోట్ల మంజూరు

పర్చూరు మే 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)పర్చూరు నియోజకవర్గంలో గ్రామీణ వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. నియోజకవర్గ పరిధిలోని 15 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల,ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, నిర్మాణాలకు రూ. 2.66 కోట్ల నిధులు మంజూరవడంతో గ్రామీణ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా పరిపాలనా అనుమతులు జారీ చేశారు. గ్రామస్థాయిలోనే ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పథకం కింద ఈ భవనాల నిర్మాణాలు చేపట్టనున్నారు. పర్చూరు నియోజకవర్గానికి నిధులు సాధించడంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ చూపినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలపై ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం దృష్టి సారించినట్లు తెలిసింది. గ్రామీణ ప్రాంత ప్రజలు మెరుగైన వైద్య సేవలు పొందాలంటే మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలకమని ఆయన భావిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు పూర్తయిన అనంతరం గ్రామస్థాయిలోనే సాధారణ వైద్య సేవలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య పరీక్షలు సులభంగా అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్నచిన్న వైద్య అవసరాల కోసం పట్టణాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గనున్నాయని అధికారులు భావిస్తున్నారు. మండలాల వారీగా మంజూరైన నిధులు. చిన్నగంజాం-1 రూ. 9 లక్షలు, గోనసపూడి రూ. 17 లక్షలు, కడవకుదురు-2 రూ. 9 లక్షలు, కొత్తపాలెం-2 రూ. 9 లక్షలు, మున్నంవారిపాలెం రూ. 9 లక్షలు. ఇంకొల్లు మండలం,భీమవరం రూ. 22 లక్షలు, నాగండ్ల రూ. 22 లక్షలు. కారంచేడు మండలం:జరుబులవారిపాలెం రూ. 24 లక్షలు. మార్టూరు మండలం:చిమ్మిరిబండ రూ. 10 లక్షలు, దర్శి రూ. 22 లక్షలు, రాజుగారిపాలెం రూ. 21 లక్షలు. పర్చూరు మండలం. అడుసుమల్లి రూ. 22 లక్షలు, తిమ్మరాజుపాలెం రూ. 27 లక్షలు, ఉప్పుటూరు రూ. 22 లక్షలు.

# చేబ్రోలులో దళితుల డి-పట్టా భూముల స్వాధీనంపై ఉద్రిక్తత

**ఆమరణ దీక్షకు దళిత, బీఎస్పీ నేతల హెచ్చరిక**



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో దళితులకు చెందిన డి-పట్టా భూములను కూటమి ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటోందని, స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీనికి మద్దతు ఇస్తున్నారని దళిత, బహుజన సమాజ్ పార్టీ (దీస్రా) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బాధితుల ఆవేదన**

– నేపథ్యం:40 ఏళ్ల నాటి హక్కు: చేబ్రోలు గ్రామంలో సుమారు 20 మంది దళిత రైతులకు 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున మొత్తం 20 ఎకరాల డి-పట్టా భూమిని కేటాయించింది. జీవనాధారం: నాటి నుండి ఆ భూమిని సాగు చేసుకుంటూ, మామిడి, జీడిమామిడి వంటి తోటలను పెంచుకుంటూ ఆ ఫలసాయంతోనే ఆ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి.

**కార్యాలయాల నిర్మాణం:**

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆ పట్టా భూములను స్వాధీనం చేసుకుని, అటవీ శాఖ (ఫారెస్ట్) అధికారుల క్వార్టర్ల నిర్మాణం కోసం కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. పోలీసుల దౌర్జన్యం: గత 40 ఏళ్లుగా భూమిని నమ్ముకున్న రైతులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా, కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకుండా పోలీసు యంత్రాంగం, ప్రభుత్వ అధికారులతో దౌర్జన్యంగా కంచెలు వేయిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

**దళిత సంఘాలు, బీఎస్పీ అండ:**

తమకు జరిగిన అన్యాయంపై బాధితులు దళిత సంఘాలను, బహుజన సమాజ్ పార్టీని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న నాయకులు చేబ్రోలు గ్రామానికి చేరుకుని బాధితులకు పూర్తి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ (దీస్రా) కాకినాడ జిల్లా అధ్యక్షులు మాతా సుబ్రహ్మణ్యం, దళిత ప్రజా చైతన్యం రాష్ట్ర అధ్యక్షులు బుంగ సతీష్ కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ కండవెల్లి లోవరాజు మరియు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ:బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి. పేదల భూములను బలవంతంగా లాక్కోవడాన్ని ఉపేక్షించేది లేదు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించి, ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బాధితులు, దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

# మేక్‌మైట్రిప్ కొత్త అప్డేట్.. వాయిస్‌తోనే బుకింగ్!




భారతదేశంలోని ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ సంస్థ మేక్‌మైట్రిప్ తన ఏఐ బేస్డ్ ట్రావెల్ అసిస్టెంట్ 'మైరా'లో కొత్త అప్‌గ్రేడ్‌ను ప్రవేశపెట్టింది. ఈ అప్‌డేట్ ముఖ్య ఉద్దేశ్యం.. వినియోగదారుల బుకింగ్ ప్రక్రియను పూర్తిగా సులభతరం చేసి, సెర్చింగ్ నుంచి చెల్లింపు వరకు మొత్తం ఒకే ఇంటర్‌ఫేస్‌లో పూర్తి చేయగలిగేలా చేయడం. అవసరమైతే వాయిస్ ఆధారిత విధానంలో కూడా ఈ సేవలను ఉపయోగించుకోవచ్చు. 'మైరా 2.0' ఇప్పుడు సాధారణ సెర్చ్‌లను మాత్రమే కాకుండా, చాలా అవసరాలకు ఉపయోగపడుతుంది. క్లిష్టమైన ప్రయాణ అభ్యర్థనలను కూడా అర్థం చేసుకుని పరిష్కారం చూపుతుంది. ఉదాహరణకు.. కుటుంబ ప్రయాణాల కోసం ప్రత్యేక అవసరాలు ఉన్న హోటల్స్, వృద్ధుల కోసం సౌకర్యాలు లేదా వీసా సంబంధిత సమాచారం వంటి అంశాలను ఒకే చోట అందిస్తుంది. దీంతో వినియోగదారులు అనేక వెబ్‌సైట్లను పరిశీలించాల్సిన అవసరం లేకుండా, ఒకే వేదికపై పూర్తి సమాచారం పొందగలుగుతారు. ఈ కొత్త వెర్షన్‌లో.. వాయిస్ సపోర్ట్ కూడా ఉంది. తెలుగు సహా ఎనిమిది భాషల్లో.. వాయిస్ ద్వారా సెర్చ్, ఎంపికలు, బుకింగ్ వంటివి పూర్తి చేయవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వాయిస్ వినియోగం ఎక్కువగా ఉండటం వల్ల, ఈ ఫీచర్ మరింత ఉపయోగకరంగా ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులు తమ పాస్‌పోర్ట్ లేదా ఇతర డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేస్తే, వాటి వివరాలను ఆటోమేటిక్‌గా గుర్తించి బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. మరో ముఖ్యమైన డెవలప్మెంట్ ఏమిటంటే.. చెల్లింపు ప్రక్రియను కూడా సంభాషణలోనే పూర్తి చేయగలగడం. వినియోగదారులు సెర్చ్ చేయడం, ఎంపిక చేయడం, కన్ఫర్మ్ చేయడం,పేమెంట్ చేయడం వరకు అన్ని దశలను ఒకే ఇంటర్‌ఫేస్‌లో పూర్తి చేయవచ్చు. అదేవిధంగా, బుకింగ్ మధ్యలో కూడా వినియోగదారులు ప్రశ్నలు అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు, దీంతో ప్రక్రియ మధ్యలో ఆగిపోకుండా కొనసాగుతుంది.

## మంత్రి బీసీ ప్రజాదర్బార్



**నంద్యాల (బనగానపల్లె) ప్రజాజ్యోతి :మే=15** బనగానపల్లె మంత్రి బీసీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించి, న్యాయపరంగా ఉన్న సమస్యలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అక్కడిక్కడే ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. మిగిలిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు వివిధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసిన జీవీ రామిరెడ్డి

**శాలువాతో ఘనంగా సన్మానం.. శుభాకాంక్షల వెల్లువ**



**ఎటపాక, మే 15 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్‌ను ఎటపాక మండలం గుండాల ఎంపిటిసి, భద్రాచలానికి చెందిన సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని లక్డీకాపూల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో డీజీపీని కలిసిన ఆయన, శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీవీ రామిరెడ్డి మాట్లాడుతూ.. సమర్థవంతమైన అధికారిగా పేరున్న సీవీ ఆనంద్ డీజీపీగా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజల భద్రత విషయంలో ఆయన అనుభవం రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భోగాల శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. .

## కామ్రేడ్ నక్కే రామన్న గారి 36వర్ధంతి



**బనగానపల్లె :మే=15 ప్రజాజ్యోతి** అమరజీవి కామ్రేడ్ నక్కే రామన్న గారి 36 వర్ధంతి సందర్భంగా బనగానపల్లె సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా. పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులుమం డలకార్యదర్శి శివయ్య రైతుసంగం జిల్లా అధ్యక్షు లుసుబ్బారెడ్డి ఎఐయస్ ఎప్ జిల్లా అధ్యక్షులు ఎర్రిస్వామి చేతివృత్తి దారులసంఘంబనగానపల్లెకార్యదర్శి శివనాగయ్య సిపిఐ మండల సమితి సభ్యులు సుబ్రహ్మణ్యంరవి తదితరుల పాల్గొన్నారు.

## అవకాశాల సీమగా రాయలసీమ




**నంద్యాల:మే=15 ప్రజాజ్యోతి** రాయలసీమను ఉపాధి సీమగా మార్చే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. పారిశ్రామిక ప్రగతితో యువతకు ఉపాధి అవకాశాలు, ప్రాంతానికి ఆర్థిక అభివృద్ధి, కుటుంబాలకు కొత్త ఆశలు తీసుకువస్తున్నాం. కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో భారీ పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటు అవుతుండటం రాయలసీమ భవిష్యత్తుకు బలమైన పునాది. "వలసల సీమ" అనే ముద్రను తొలగించి... "అవకాశాల సీమ"గా రాయలసీమను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

## నెరనికి తండాలో తీవ్ర నీటి ఎద్దడి...!

**గ్రామస్తుల ఆవేదన..అధికారులు స్పందించాలని డిమాండ్**



**హోళగుంద, మే 15, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని నెరనికి తండా గ్రామంలో గత కొంతకాలంగా తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. ఎండలు ముదురుతుండటంతో గ్రామ ప్రజలు గుక్కెడు నీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. తాగునీటి కోసం కిలోమీటర్ల మేర నడిచి వెళ్లి తోపుడుబండ్ల ద్వారా నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపై స్థానిక నాయకులు, యువకులు అయిన విటల్ నాయక్, శంకర్ నాయక్, రాజేష్ నాయక్ తదితరులు మాట్లాడుతూ..తాగడానికి నీళ్లు లేక తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ,ప్రతిరోజు నీటి కోసమే గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, మా తండాకు తాగునీటి సరఫరాను మెరుగుపరచాలనీ, తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపి ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు. అధికారులు ఇకనైనా స్పందించి యుద్ధప్రాతిపదికన తండాకు ట్యాంకర్ల ద్వారా గానీ, ఇతర మార్గాల ద్వారా గానీ నీటిని సరఫరా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నాగవంశం జాతి అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం

- విశాఖ జిల్లా నాగవంశం సంక్షేమ సంఘం నూతన కమిటీ అభినందన సభలో ఎరుబోతు రమణారావు

- అతి తక్కువ సమయంలోనే విశాఖ జిల్లా నాగవంశం సంఘం ఏర్పడటం అభినందనీయం

- త్వరలోనే రావాడ గ్రామ నాగవంశం కళ్యాణ మండపానికి కావాల్సిన నిధులు త్వరలోనే మంజూరు అయ్యేలా చర్యలు చేపడతా

- ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు

**విశాఖపట్నం , ప్రజాజ్యోతి న్యూస్ :** విశాఖపట్నం జిల్లా నాగవంశం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తగరపువలస, విశ్వం గ్రాండ్ హోటల్ లో నూతన కమిటీ అభినందన సభ దిగ్విజయంగా జరిగిందిఈ సభకి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ ఎరుబోతు రమణారావు పాల్గొనగా కందుభక్తా రామానాయుడు సభ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ అతితక్కువ సమయంలో విశాఖ జిల్లా నాగవంశం సంఘం ఏర్పడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా ముని మోహన్ కృష్ణ , ప్రధాన కార్యదర్శి గా నల్లి రవికిరణ్ ,కోశాధికారి గా మొకర సన్నీ బాబు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఇప్పటి నుంచి జిల్లా కమిటీ చురుకుగా ముందుకు వెళ్ళుతూ విశాఖపట్నం జిల్లా నాగవంశ అభివృద్ధి కి కృషి చేయాలి అని తెలిపారు .రావాడ గ్రామం నందు నాగవంశం కళ్యాణ మండపానికి సుమారు 1000 గజాల స్థలాన్ని కేటాంచడం దానికి కావలసిన నిధులు అతి తొందరలో మంజూరు అయ్యేవిధంగా ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇటీవలే విడుదలైన పదోతరగతి ఫలితాలులో 550 పైగా మార్కులు సాధించిన 35 మంది నాగవంశం విద్యార్థిని విద్యార్థులకు మేమంటోలు, నగదు బహుమతులు కమిటీ సభ్యులు అందజేశారు.అలాగే ఇటీవలే రెండు కిడ్నీలు పాడైపోయిన అప్పురుబోతు రాజీకి సాయంగా రాష్ట్ర నాగవంశీలందరూ ఐక్యంగా ముందుకు రావాలని నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ రమణారావు పిలుపునిచ్చారు. తన వంతు సాయంగా కార్పొరేషన్ చైర్మన్ రమణారావు రూ.20 వేలు , కార్పొరేషన్ డైరెక్టర్లు 15 మంది రూ. 30 వేలు, బుగత నర్సింగరావు, కందుబోతు శ్రీనివాసరావు, నింగిబోతు జనార్దన్ రావు రూ. 50 వేలు గాడు సాత్విక్ నాయుడు రూ. 2 వేలు సహాయం అందజేశారు. మొత్తం లక్షా రెండు వేల రూపాయలను సేకరించి బాధితురాలి భర్త అప్పురుబోతు లక్ష్మణ్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో గాడు వెంకటప్పాడు, గాడు చిన్ని కుమారి, గాడు తాతి నాయుడు, కాళ్ళ నగేష్, రాంభూక్త కనరావు, చిల్లక నర్సింగరావు,సుంకర సత్యారావు, కె.ముత్యాల రావు, ఎర్నింటి వెంకటరమణ, అవనపు సూరిబాబు, కందుబోతు సూరిబాబు, కంటుభుక్త సుమంత్ నాయుడు,నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్లు మొకర ఆదిబాబు, గాడు సన్యాసి నాయుడు, సూరల సత్యవర ప్రసాద్,అప్పుకొండా అనంత్, గాడు అప్పల నాయుడు, దోకర (సిఎం) రమణ, కాళ్ళ ఈశ్వరరావు, జిల్లా నాగవంశం పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర మంత్రి మరియు ఇంచార్జ్ మంత్రి తో ఎమ్మెల్యే ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** నరసన్నపేటలో సీఎం పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు నరసన్నపేటలో రేపు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటన నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు, జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ కొండపల్లి శ్రీనివాసరావు ,జిల్లా కలెక్టర్ ,జిల్లా అధ్యక్షులు మొదలవలస రమేష్ ,నరసన్నపేట ఎమ్మెల్యే శ్రీ బగ్గ రమణమూర్తి గారితో కలిసి పరిశీలించిన పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

## నైపుణ్యాభివృద్ధితో ప్రపంచ స్థాయి పోటీలకు సిద్ధం కావాలి

**ఉపకులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ**




**బాపట్ల మే 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల వ్యవసాయ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, ఆవిష్కరణలపై దృష్టి పెట్టి ప్రపంచ స్థాయి పోటీలకు సిద్ధం కావాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ సూచించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల 81వ వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, దేశంలో వ్యవసాయ విద్యకు బాపట్ల కళాశాల ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, పరిశోధనలు రైతులకు చేరవేయడంలో కళాశాల కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల ఆదాయ వృద్ధి, సుస్థిర వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం దిశగా విశ్వవిద్యాలయం కృషి చేస్తోందన్నారు.అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూనరాణి వార్షిక నివేదిక సమర్పించగా, డీన్ డా. సి.హెచ్. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డా. జి. శేఖర్ బాబు, డా. షేక్ ఎన్. మీరా తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని




**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల ప్రాథమికోన్నత పాఠశాల 1 లో చదువుతున్న రాయిపిల్లి బిందు మాధవి తన ప్రతిభ కనబరిచింది. ఇటీవల విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్షలో సెకండ్ లిస్ట్ లో ఎంపికైంది. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారులు వాగ్దేవి ,పట్నాన రాజారావు ,ప్రధాన ఉపాధ్యాయులు శరత్ బాబు , ఎస్. ఎం.సి చైర్మన్ కె శ్రావణి ,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ తో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయెుద్దు!



**బనగానపల్లె :మే=15 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం యాగంటిపల్లె ఉపాధి హామీ కూలీలతో సిపిఐ నాయకులు సంజీవులు సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య సుబ్బయ్య జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి.కూలీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి.ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.వారు కోరారు

## యువకుడు మృతి..



**హోళగుంద,మే 15,**హోళగుంద మండల పరిధిలోని పెద్దగోనెహాళ్ గ్రామానికి చెందిన ప్రభాకర్ గౌడ్,లక్ష్మీ దంపతుల రెండవ కుమారుడు బసవన గౌడ్ (21) మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం బళ్ళారి పట్టణానికి వివాహ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా మోకా నియోజకవర్గ పరిసర ప్రాంతంలోని చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. కర్ణాటక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## ఆత్మగౌరవం సామాజిక న్యాయం. అభివృద్ధి మరియు సంక్షేమం సమన్వయం చేయడం ఇదే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం

**గాజుల ఖాదర్ బాషా**

**ఫోకస్ బూత్ల పరిశీలకుడు**



**వీరబల్లి మే 15 ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ మూల స్తంభాలు తెలుగుజాతి గౌరవం గుర్తింపును పెంపొందించాలన్నదే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని గాజులకు ఖాదర్బాషా పేర్కొన్నారు.శుక్రవారం నాడు వీరబల్లి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ మరియు ఫోకస్ బూత్ లఇంచార్జిలతో గాజుల ఖాదర్ బాషా సమావేశం నిర్వహించి ఫోకస్ బూత్ ల పైదృష్టి పెట్టాలని ప్రజా సమస్యలను పరిష్కరించి వారి అభిమానం చూరగొని పార్టీ పట్ల వారిని ఆకర్షితులు చేయాలని తెలిపారు మహిళలకు ఆర్థిక సామాజిక రాజకీయ అవకాశాలు కల్పించడం మరియు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి యువతకు అన్ని రకాలుగా ఆదుకొని వారికి నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలలో అవకాశం కల్పించడం పట్ల శ్రద్ధ చూపాలని తెలిపారు గ్రామీణ ప్రాంతాల నుండి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు అనంతరం ప్రతి బూతులో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడాలని బూత్ ఇన్చార్జిలకు తెలిపారు.

## జిల్లా బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షులుగా మల్లిపూడి రాజేష్

### పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు

**తాళ్లపూడి, మే 15, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన మల్లిపూడి రాజేష్ తూర్పుగోదావరి జిల్లా బీజేపీయువ మోర్చ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు, గతంలో బూత్ అధ్యక్షుడుగా, శక్తి కేంద్ర ప్రముఖ, మండల ప్రధాన కార్యదర్శిగా,హర్ ఘర్ తిరంగ్ జిల్లా కన్వీనర్ గా, ఆత్మ నిర్భర్ భారత్ జిల్లా కో-కన్వీనర్, ఏక్ పేడ్ మాకే నామ్, గుర్రం జాషువా గారి జయంతి , వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ నియోజకవర్గం కన్వీనర్ గా, అనేక కార్యక్రమాలకు కన్వీనర్ ఒ కో కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడే సామాన్య కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది తెలిపారు,భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా యువ మోర్చ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్సీ సోము వీర్రాజు కు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి రాష్ట్ర బిజెపి నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర రాష్ట్ర యువ మోర్చ ప్రధాన కార్యదర్శి శ్రీ బేతిరెడ్డి ఆదిత్య జిల్లా యువ మోర్చ అధ్యక్షులు శ్రీ పెరుమాళ్ళ పవన్ కుమార్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు



## బీజేపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా ముచ్చల రమణరావుకు అభినందనలు



**బాపట్ల మే 15 (ప్రజా:జ్యోతి జిల్లా ప్రజలది)**భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షునిగా చీరాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముచ్చల వెంకట రమణరావును నియమించడం పట్ల బీజేపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా, అనంతరం బాపట్ల జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన అనుభవంతో రమణరావు పార్టీని మరింత బలోపేతం చేస్తారని అన్నారు. ప్రస్తుతం జాతీయ కౌన్సిల్ సభ్యునిగా, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్‌గా సేవలు అందిస్తున్న ఆయన నాయకత్వంలో పార్టీ రాష్ట్రంలో మరింత బలపడుతుందని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ముచ్చల వెంకట రమణరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి ఆయన కృషి కొనసాగాలని కోరుకున్నారు.

## మహిళల భద్రత అవగాహన వాహన తనిఖీలు

**రూరల్ సీ ఐ భాస్కర్ రెడ్డి ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి**

**సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీసులు**

**ట్రాఫిక్ ఉల్లంఘనలపై మైలవరం పోలీసుల జరిమానాలు**

**ఎంపీడీఓ కార్యాలయంలో మహిళల భద్రత సదస్సు**



**మే 15 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండల కేంద్రంలో పోలీసులు ప్రజల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. రూరల్ సీఐ భాస్కర్ రెడ్డితో కలిసి మైలవరం ఎస్సై డాక్టర్ సి. శ్యాంసుందర్ రెడ్డి ఎంపీడీఓ కార్యాలయంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మైలవరం కాలువ రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించారు.ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు కొత్త క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై వివరించారు. ముఖ్యంగా అపరిచితుల ఫోన్ కాల్స్, ఓటీపీలు, నకిలీ లింకుల ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఆడపిల్లల విద్యకు ప్రతి కుటుంబం ప్రాధాన్యత ఇవ్వాలని రూరల్ సి ఐ భాస్కర్ రెడ్డి, ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.అనంతరం మైలవరం కాలువ రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, వాహన పత్రాలు లేకుండా నడపడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి అంశాలపై తనిఖీలు చేపట్టారు. నిబంధనలు పాటించని పలువురికి జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమాలలో పోలీస్ సిబ్బంది, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## రాయలసీమ భవిష్యత్తుకు బలమైన పునాది మాజీ సర్పంచ్ హెచ్ ఎన్ రాము

**-నాడు కరువు ప్రాంతం నేడు పరిశ్రామిక ప్రాంతం**

**-పారిశ్రామిక ప్రగతితో యువతకు ఉపాధి**




**పుట్టపర్తి: ప్రజా జ్యోతి న్యూస్: మే 15:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నందు దాదాపు లక్ష కోట్ల పెట్టుబడితో ఉద్యోగాలు కల్పనలో భాగంగా యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభకు హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశానుసారం హిందూపురం మండలం టిడిపి కన్వీనర్ మాజీ సర్పంచ్ హెచ్ ఎన్ రాము ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో హిందూపురం మండలం టిడిపి కన్వీనర్ మాజీ సర్పంచ్ హెచ్ ఎన్ రాము మాజీ ఎంపీటీసీ అంజి ప్రకాష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మద్యం మత్తులో ట్రావెల్స్ బస్సు డ్రైవింగ్.. డ్రైవర్‌కు జైలు శిక్ష

## ప్రయాణికుల భద్రత కోసం బాపట్ల జిల్లా పోలీసుల ప్రత్యేక తనిఖీలు




**బాపట్ల మే 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేలా మద్యం సేవించి ట్రావెల్స్ బస్సు నడిపిన డ్రైవర్‌కు బాపట్ల కోర్టు జైలు శిక్ష విధించింది. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా ట్రావెల్స్ బస్సులు, భారీ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు గురువారం రాత్రి బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీబీజెడ్ చర్చి సమీపంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రావెల్స్ బస్సుల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.తనిఖీల్లో భాగంగా చీరాల నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును పోలీసులు ఆపి పరీక్షించగా, డ్రైవర్ షేక్ మహబూబ్ బాషా మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో 118.6 రీడింగ్ నమోదైంది. వెంటనే డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా మరో డ్రైవర్‌ను పిలిపించి పరీక్షలు నిర్వహించిన అనంతరం బస్సును గమ్యస్థానానికి పంపించారు.నిందితుడిని శుక్రవారం బాపట్ల ఏజేసీజే కోర్టులో హాజరుపరచగా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.రేణుకలత ఏడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు రోజుల జైలు శిక్ష అనుభవించాలని కోర్టు స్పష్టం చేసింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ట్రావెల్స్ ప్రమాదాల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతిరోజూ ప్రత్యేక బృందాలతో రాత్రి వేళల్లో ట్రావెల్స్ బస్సులు, భారీ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నెలరోజుల్లో 2639 వాహనాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన 50 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్లు, ట్రావెల్స్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికుల భద్రతను నిర్లక్ష్యం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నామని, ఇప్పటివరకు 9247 మంది డ్రైవర్లకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వైభవంగా వడిబియ్యం సమర్పించిన బచ్చు హేమలత

## శుక్రవారం పూజకు తండోపతండాలుగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.....









**చాగలమర్రి , మే 15( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు జరిపి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యములో బచ్చు హేమలత వడిబియ్యం సమర్పించారు.ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపి దశధీప హారతులు ఇచ్చారు.ఉభయదారులుగా బచ్చు వెంకట సుబ్రమణ్యం సతీమణి హేమలత గీతిక అలైక్య కుటుంబసభ్యులు పాల్గొన్నారు. మహిళల ఆధ్వర్యములో అమ్మవారి యందు లలిత సహస్రనామ స్తోత్రాలు పటించారు. అమ్మవారి రథాన్ని ఆలయం చుట్టూ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కిర్లంపూడి మండలంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్లో పాల్గొన్న డిఈవో పి రమేష్

--విద్యార్థులకు ఉచిత కిట్లు,మధ్యాహ్న భోజన పథకంపై అవగాహన

--ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పన మధ్యాహ్న భోజనం,ఉచిత కిట్లపై వివరణ

--ఎన్రోల్మెంట్ డ్రైవ్లో 10 మంది విద్యార్థుల నమోదు ఎంఈఓలు టి జోసెఫ్,ఎం చిన్నారావు



**కాకినాడ జిల్లా మే 15(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయతీ పరిధిలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుపై ప్రత్యేక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ప్రత్యక్షంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యాబోధన. జరుగుతోందని,వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు,సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా మూడు జతల యూనిఫామ్‌లు, స్కూల్ బ్యాగ్,ఒక జత బూట్లు,రెండు జతల సాక్సులు,ఒక బెల్టు,టెక్స్ట్ పుస్తకాలు,నోటు పుస్తకాలు తదితర వస్తువులతో కూడిన కిట్లు ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు.ఈ అవకాశాలను వినియోగించుకొని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు మొత్తం 10 మంది విద్యార్థులను వివిధ పాఠశాలల్లో చేర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుడాల రాంబాబు,చదరం చంటిబాబు,కిర్లంపూడి మండలం ఎంఈఓ-1 టి జోసెఫ్,ఎంఈఓ-2 ఎం చిన్నారావు,మద్రా అప్పారావు, క్లస్టర్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పీలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు,మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరుకుమయంగా ప్రధాన రహదారి ఇక్కట్లు పడుతున్న వాహనదారులు

**రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరుతున్న పలువురు**



**తాళ్లపూడి, మే 15, ప్రజాజ్యోతి న్యూస్** మండల కేంద్రమైన తాళ్లపూడి ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ జరగక వాహనదారులు ప్రతినిత్యం ట్రాఫిక్ జామ్ తో నరకం చూస్తున్నారు. ముఖ్యంగా తాళ్లపూడి బస్టాండ్ నుండి ప్రక్కిలంక టీ జంక్షన్ వరకు దుకాణదారులు రోడ్డును ఆక్రమించుకోవడం కారణంగానే ట్రాఫిక్ జామ్ అవుతుందని స్థానికులు లబోదిబోమంటున్నారు. అంతేకాకుండా దుకాణదారులు ట్రాఫిక్ రద్దీ సమయంలో లారీలో వారికి వచ్చిన సరుకులను దిగుమతిచేస్తున్న కారణంగా ట్రాఫిక్ మరింత ఇబ్బందికరంగా మారుతోందని వాహనదారులు వాపోతున్నారు. ప్రధానంగా ప్రతి షాపు ముందు పార్కింగ్ ప్లేస్ లేకపోవడం కారణంగా వినియోగదారుడువాహనాలు రోడ్డు పైనే నిలపడం వల్ల ఆర్టీసీ మరియు ప్రైవేట్ వాహనాలకు ఇబ్బందులు ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. రాజకీయ నాయకులు, అధికారులు ప్రజల ఇబ్బందులను గుర్తించి రోడ్డు విస్తరణ పనులు జరపాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

## దేవాదాయ శాఖ మంత్రి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన అల్లూరి విక్రమాదిత్య



**తాళ్లపూడి, మే 15, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని టిడిపి యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో గల శ్రీ సీతారామస్వామి ఆలయ పునర్నిర్మాణం చేపట్టేందుకు దేవాదయ ధర్మదాయ శాఖ నుండి విక్రమాదిత్య విజ్ఞప్తి మేరకు 80 లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనం నారాయణరెడ్డి తో అన్నదేవరపేటలో గల వివిధ దేవాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించారని రానున్న పుష్కరాలకు దేవాలయాలతో పాటు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో సీతారామస్వామి ఆలయ అర్చకులు పెద్దింటి శ్యామ్, పెద్దింటి భార్గవ్ తదితరులు ఉన్నారు

## చిల్లంగి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ప్రదోష పూజలు

--మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు



**కాకినాడ జిల్లా మే 15(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో వైశాఖ బహుళ త్రయోదశి,చతుర్దశి సందర్భంగా ప్రదోష పూజలు,మాస శివరాత్రి వేడుకలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,అర్చకులు వెంకట శాస్త్రి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ప్రదోషకాలంలో నందీశ్వర స్వామివారికి విశేష పంచామృతాభిషేకం,పుష్పార్చన ,బిల్వార్చనతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వైశాఖ బహుళ చతుర్దశి మాస శివరాత్రి సందర్భంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,21 రకాల అభిషేక ద్రవ్యాలతో విశేష పంచామృతాభిషేకం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, శివభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అభిషేకాలను తిలకించి దివ్య దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి పరమేశ్వరుని అనుగ్రహం పొందారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు వెంకట శాస్త్రి పాల్గొన్న భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్




**నంద్యాల:మే=15 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్ ఆదేశాలమేరకు, పట్టణంలో దొంగతనాల నివారణకు మరియు ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేందుకు 'లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్' (ఎల్ ఎచ్ ఎం యస్) అనే వినూత్న కార్యక్రమాన్ని రేపటి నుండి నంద్యాల సబ్ డివిజన్‌లో ప్రారంభిస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ కుమారి ఎం. జావళి ఆల్ఫోన్స్, ఐపియస్ ప్రకటించారు.

## మైనార్టీ మరియు న్యాయశాఖ మాత్యులు ఎన్ ఎండి ఫారుక్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగాజుల ఖాదర్ బాషా



**రాయచోటి మే 15 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చిరకాలం ప్రజా సేవలో కొనసాగుతూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# విద్యార్థుల నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

-డీఈవో పిల్లి రమేష్

--మండలంలో 489 మందిలో 251 మంది విద్యార్థుల చేరిక

--డ్రాపవుట్ విద్యార్థుల గుర్తింపు,తిరిగి పాఠశాలల్లో చేర్పుపై ప్రత్యేక దృష్టి

--ఎంఈఓ కార్యాలయంలో ఎన్రోల్మెంట్ పురోగతిపై సమీక్ష చేసిన డీఈవో

**కాకినాడ జిల్లా మే 15 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** “బడి పిలుస్తోంది ” కార్యక్రమంలో భాగంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ సూచించారు.శుక్రవారం ప్రత్తిపాడు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆయన ఇప్పటివరకు జరిగిన ఎన్రోల్మెంట్ వివరాలను ఎంఈఓ రాజబాబు, హెచ్ఎంలు, సీఆర్పీలతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 11,932 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సి ఉండగా ఇప్పటివరకు 5,025 మంది విద్యార్థులను నమోదు చేసినట్లు తెలిపారు.ఇంకా 6,907 మంది విద్యార్థులను చేర్పించాల్సి ఉందని,ఇప్పటివరకు 52 శాతం నమోదు పూర్తయిందని చెప్పారు.అలాగే ప్రత్తిపాడు మండలంలో 489 మంది విద్యార్థులను నమోదు చేయాల్సి ఉండగా 251 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లు వెల్లడించారు.పై చదువులకు వెళ్లే 130 మంది విద్యార్థుల వివరాలు కూడా ఉన్నాయని తెలిపారు.డ్రాప్ అవుట్‌లో ఉన్న



విద్యార్థుల వివరాలను సేకరించి వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ వెంకట్రావు ఎంఈఓ-2 వై. అచ్చిరాజు,పెద్దిపాలెం, ప్రత్తి పాడులంపక లోవ హెచ్ఎంలు ప్రతాప్ రెడ్డి,జాన్ ప్రసాద్,వాణిప్రభ,సీఆర్పీ ఎంఆర్‌టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిపే రాంజీ ప్రసాద్,సీఆర్పీలు గంగారావు, భాష, మల్లేష్, ఉపాధ్యాయులు ఎం వి అప్పారావు,కె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్ పై టీడీపీ నాయకులు ఈమని ఫైర్

**పంట భూములను రీ సర్వే చేయాలని ఫైర్..!!**



**జి.కొండూరు :( మే 15,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ యువనేత, చెవుటూరు సొసైటీ చైర్మన్ ఈమని మురళీకృష్ణ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల వద్దకే పాలన అంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పై పంట భూముల ను రీ సర్వే చేయాలని ఈమని మురళీకృష్ణ ఫైర్ అయ్యారు.దీంతో ఈ సమావేశం లో కొంత గందరగోళ సమస్య ఏర్పడటంతో కొందరు అధికారులు విస్మయానికి గురయ్యారు. ఎన్టీఆర్ జిల్లా జి .కొండూరు మండలం కుంటముక్కల సొసైటీ నందు గురువారం ఉదయం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి .లక్ష్మ షా ఆధ్వర్యంలో కుంటముక్కల సొసైటీ నందు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మైలవరం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ప్రజలకు టామ్ టామ్ ద్వారా సమాచారం అందజేశారు. ఇక్కడ దీర్ఘకాలిక ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులకు ,ప్రజలకు తెలియజేయడంతో కుంటముక్కల గ్రామానికి గురువారం ఉదయాన్నే చేరుకున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఆత్కూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ యువనేత, చెవుటూరు సొసైటీ చైర్మన్ ఈమని మురళీకృష్ణ అదే గ్రామానికి చెందిన కొందరు రైతులు కలసి జాయింట్ కలెక్టర్ ఇలాకియా కు తమ తమ అర్జీలను వారు సమర్పించుకున్నారు. మీ సమస్య ఏమిటని జాయింట్ కలెక్టర్ వారిని అడగగా సదరు నాయకులు ఆమెను ప్రశ్నలు వర్షం కురిపించారు. తమ గ్రామంలో సుమారు 1500 ఎకరాల ఆయకట్టు ఉందని స్థానిక రెవిన్యూ అధికారులు 2023లో రీసెర్వే జరిపారని అప్పటికి సంబంధించిన డేటా రెవెన్యూ అధికారుల వద్ద ఉందని దీనివల్ల మూడు సంవత్సరాలు అవ్వడం వల్ల సదరు పంట భూములు రైతులు కొందరు మరణించడం జరిగిందని, మరికొందరు తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పొలాలను అమ్ముకోవడం జరిగిందని , మరికొందరు తమ తమ కుటుంబ సభ్యులకు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అలాగే 25 శాతం మాత్రమే పంట పొలాలు రీ సర్వే జరిగాయని వాటిలో తప్పులు తడకలు ఎక్కువగా ఉన్నాయని దీనివలన రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని గతంలో తమ దృష్టికి తీసుకువచ్చామని దీంతో జాయింట్ కలెక్టర్ జోకింగ్ చేసుకొని మీ సమస్యను అర్థం చేసుకొని రీ సర్వేను గ్రామంలో చేశామని అని అన్నారు కాక సొసైటీ చైర్మన్ తాము ఫిర్యాదు చేస్తేనే రీ సర్వే ఆపారని వారిద్దరి మధ్య తీవ్రస్థాయిలో భాగ్యవాదం జరిగింది. దయచేసి మళ్లీ తమ గ్రామంలోని పంట పొలాలు రీ సర్వే చేయాలని సొసైటీ చైర్మన్ ఈమెని మురళీకృష్ణ, గ్రామానికి చెందిన కొంత రైతులు జాయింట్ కలెక్టర్ ను పలు ప్రశ్నల వర్షం కురిపించి డిమాండ్ చేశారు. దీంతో కొద్దిసేపు స్థానిక గ్రీవెన్స్ కార్యక్రమంలో గందరగోళ వాతావరణం నెలకొంది. జాయింట్ కలెక్టర్ ఇలకియా కూడా పాలనాపరంగా వారికి గట్టిగా సమాధానం చెప్పారు. ఈ సమావేశం లో సుమారు పది నిమిషాల పాటు గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో విజయవాడ ఆర్డీవో, ఇతర అధికారులు జోక్యం చేసుకొని రైతులను సర్దుబాటు చేశారు. జాయింట్ కలెక్టర్ సమస్యను అర్థం చేసుకొని ఆత్కూరు గ్రామంలో పంట పొలాలను త్వరలో రీ సర్వే జరుపుతామని, అందుకుగాను రెవిన్యూ టీం లను ఏర్పాటుచేసి నెలరోజులపాటు సమస్యను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. రైతులందరూ సహకరించాలని మండలంలో అన్ని గ్రామాల్లో రీ సర్వే జరిగిన తర్వాత చివరి విడతగా తమ గ్రామంలో జరపాలని కోరడంతో సమస్య సద్దుమణిగింది.

# అమరజీవి కామ్రేడ్ నక్కి.రామన్న 36వ వర్ధంతి సందర్భంగా నివాళి

**నంద్యాల (బేతంచర్ల) ప్రజాజ్యోతి :మే=15** బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు మండల కార్యదర్శి భార్గవ్.యన్న, సహాయ కార్యదర్శి తాలుకా.తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మండల కార్యదర్శి మధు, శ్రీను ల ఆధ్వర్యంలో నక్కి.రామన్న 36వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ ప్రజలు రెండు ప్రధాన ముఠా రాజకీయాల నాయకుల మధ్య నలిగిపోతున్న తరుణంలలో సీపీఐ ఆవిర్భవించి కటారు కొండ గ్రామంలో అనగారిన వర్గాల మైనార్టీల దళితుల స్వేచ్ఛ కోసం ఎర్రజెండాను చేతబట్టి కామ్రేడ్ నక్కి.రామన్న గ్రామాన్ని విముక్తి చేయడంలో రాజీ లేని పోరాటలు నిర్వహించి తన ప్రాణాలను 1990 మే15న అర్పించారు కామ్రేడ్ నక్కి రామన్న డోన్ తాలూకా సీపీఐ కార్యదర్శిగా పనిచేస్తూ గ్రామ గ్రామాన తిరిగి కమ్యూనిస్టు పార్టీ స్థాపించి రైతన్న, వ్యవసాయ, కార్మిక, యువజన, విద్యార్థి, సంఘాల బలోపేతనం చేసి వెనకబడిన మైనార్టీ దళిత గిరిజనులకు అండగా నిలబడి భూమి లేని నిరుపేదల కోసం దున్నేవాడికే భూమి నినాదంతో భూస్వామ్య పెత్తందారుల చేతుల్లో ఉన్న భూములను పంచేందుకు భూ పోరాటాలు చేసి పేదలకు దక్కించి విజయం సాధించారు. అప్పటి వరకు అభివృద్ధికి నోచుకోని పేదలకు ఇండ్ల స్థలాలు పక్క ఇండ్లు పెన్షన్లు గ్రామంలో రోడ్లు నిర్మాణం త్రాగునీరు తదితర మౌలిక సౌకర్యాలు కోసం కృషి చేశారు కామ్రేడ్ నక్కి రామన్న తాలూకలో పార్టీని విస్తరింప చేసేందుకు కృషి చేస్తూనే ప్రజల కోసం విశేషమైన కృషి చేసి నేడు జరుగుతున్న గ్రామ అభివృద్ధికి ఆనాడే బాటలు వేశారు అందుకే కామ్రేడ్ నక్కి రామన్న మరణించి 36 సంవత్సరాలు గడిచిన నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఎర్రజెండాను ఈ దేశంలో దోపిడీ లేని సోషలిస్టు సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేసిన కామ్రేడ్ నక్కి రామన్న ను పార్టీకి ప్రజలకు చేసిన ఆయన సేవలను స్మరించుకొని ఈ దేశంలో మార్పు కోసం ఆయన కలలుగన్న సమాజ నిర్మాణం లక్ష్యంగా పోరాటాలు నిర్వహించాలని వారన్నారు ఆయన చేసిన పోరాటాల ఫలితంగానే ఎర్ర జెండా ముద్దు బిడ్డలు స్వేచ్ఛ వాయు పేల్చుకుంటున్నారని వారి విప్లవ ఆశయాల కోసం మరింతగా పాటుపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కోసం మరింతగా ఉద్యమాలు ఉధృతం చేయాలని పేదవారు కొనలేని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశమంటుతున్నా పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## కిశోరి వికాసంతో బాలికల భవిష్యత్తుకు బలమైన పునాది

**బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి: మహిళా పోలీస్ పండా లక్ష్మీ**



**ఎటపాక, మే 15 (ప్రజాజ్యోతి):** యుక్త వయసులో ఉన్న బాలికలు మరియు మహిళల ఉజ్వల భవిష్యత్తుకు ‘కిశోరి వికాసం’ కార్యక్రమం ఒక గొప్ప వేదికగా దోహదపడుతుందని మహిళా పోలీస్ పండా లక్ష్మీ పేర్కొన్నారు. శుక్రవారం ఎటపాక మండలం కృష్ణవరం గ్రామంలో నిర్వహించిన ‘కిశోరి వికాసం’ అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కిశోరి వికాసం పథకం ద్వారా 14 నుండి 18 ఏళ్ల లోపు ఉన్న బాలికల్లో సామాజిక అవగాహనతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.బాలికలు విద్యతో పాటు ఆరోగ్యం, భద్రత, చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉంటేనే సమాజంలో ధైర్యంగా ముందుకు సాగగలరని అన్నారు.సదస్సులో భాగంగా బాలికలకు పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం. జీవన నైపుణ్యాల ద్వారా సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం.మహిళా హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన. ఉన్నత విద్య ద్వారా సమాజంలో గౌరవప్రదమైన స్థానం సాధించడం. “బాలికలు తమ హక్కులను తెలుసుకున్నప్పుడే సామాజికంగా ఎదగగలరు. విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించినప్పుడే వారు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలరు” అని మహిళా పోలీస్ పండా లక్ష్మీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వసంతాల కళావతి, కారం ఆదిలక్ష్మి, జింక కృష్ణవేణి, కాసులమ్మ, కమల, రాజేశ్వరి, నాంచారీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బాలికలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## అత్యంత కనిష్టానికి పడిపోయిన రూపాయి.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్



భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. రూపాయి విలువ అత్యంత కనిష్టానికి పతనమవడం, క్రూడాయిల్ ధరలు పెరగడం మార్కెట్లపై దుష్ప్రభావం చూపింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 160.73 పాయింట్లు (0.21 శాతం) నష్టపోయి 75,237.99 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 కూడా 46.10 పాయింట్లు (0.19 శాతం) నష్టపోయి 23,643.50 వద్ద ముగిసింది. రూపాయి విలువ తగ్గడం, చమురు ధరలు పెరుగుదల, ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయం వంటివి ఇన్వెస్టర్లపై ప్రభావం చూపాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగడం, హోర్ముజ్ జలసంధి పూర్తి స్థాయిలో తెరుచుకోకపోవడం వంటివి కూడా ఇందుకు కారణాలు. ఈ కారణాలతో చమురు ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా బ్యారెల్ క్రూడాయిల్ ధర 109 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు భారతీయ రూపాయి అత్యంత కనిష్ట స్థాయికి చేరింది. డాలర్‌తో రూపాయి విలువ 96.05 వద్ద ట్రేడవుతోంది. అంతకుముందు ఇది 95.9575 వద్ద కొనసాగింది. రూపాయి అత్యంత తక్కువ స్థాయికి చేరుకోవడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. రూపాయి ఇంత తక్కువ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. ఈ రోజు 0.3 శాతం తగ్గింది. చమరు ధరల పెరుగుదల, విదేశీ ద్రవ్యం అధికం కావడం, పశ్చిమాసియాలో అస్థిరత వంటివి రూపాయి పతనానికి కారణాలు. ఇండియా చమురు దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతున్న సంగతి తెలిసిందే. అలాగే, అమెరికా వడ్డీ రేట్లు, మారక నిల్వలు తగ్గడం కూడా కారణాలుగా చెప్పుకోవచ్చు.

## పాపం అర్జున్ టెండూల్కర్.. జట్టు మారినా?



ఐపీఎల్-2026లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున అరంగేట్రం కోసం ఎదురు చూస్తున్న సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. లక్నో ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించడంతో శుక్రవారం ఏకానా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో అర్జున్ అవకాశం? దక్కుతుందని అంతా భావించారు. కానీ లక్నో మేనెజమెంట్ మరోసారి అతడిని బెంచ్‌కే పరిమితం చేసింది. ఆకాష్ మహారాజ్ సింగ్, యయాంక్ యాదవ్ వంటి యువ పేసర్లను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకొచ్చిన లక్నో.. అర్జున్‌ను మాత్రం పరిగణలోకి తీసుకోలేదు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్‌లో ఉన్న అర్జున్.. ఐపీఎల్ 2026 కోసం జరిగిన ట్రేడింగ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వచ్చాడు. కానీ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌లో ఆడే అవకాశం దక్కలేదు. సీజన్ తుది దశకు చేరుకున్నప్పటికి అర్జున్‌కు అవకాశమివ్వకపోవడాన్ని నెటిజన్లు తప్పుపడుతున్నారు. ఈ ఏడాది సీజన్‌లో లక్నోకు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. కనీసం? ఆఖరి మ్యాచ్‌లలోనైనా అర్జున్‌ను ఆడిస్తారా లేదా వేచి చూడాలి. 2023లో ముంబై ఇండియన్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసిన అర్జున్.. ఇప్పటివరకు కేవలం మూడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ముంబై జట్టులో ఉన్నప్పుడు కూడా అర్జున్ ఎక్కువగా బెంచ్‌కే పరిమితమయ్యాడు.

# పరిశ్రమల అభివృద్ధికి కలెక్టర్ దిశానిర్దేశం

**రూ.8.30 కోట్ల రాయితీలకు కలెక్టర్ ఆమోదం**

**బాపట్ల మే 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాను పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేసేందుకు పరిశ్రమల స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన పరిశ్రమల ప్రోత్సాహక జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం విస్తృతంగా రాయితీలు అందిస్తున్నదని తెలిపారు. స్థిర పెట్టుబడి, విద్యుత్, పావలా వడ్డీ రాయితీల కింద 49 పరిశ్రమలకు రూ.8.30 కోట్ల ప్రోత్సాహకాలను మంజూరు చేస్తూ కలెక్టర్ ఆమోదం తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.బాపట్ల జిల్లాలో టీషర్ట్స్, క్యాప్‌లు, జనపనార ఉత్పత్తుల తయారీ యూనిట్ల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 1 నుంచి జిల్లాలోని బీచ్‌లలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటిస్తూ, ప్రత్యామ్నాయంగా జనపనార సంచులు, బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వాటిపై బే ఆఫ్ బాపట్ల లోగో ముద్రించి మార్కెటింగ్ చేయాలని తెలిపారు. అలాంటి యూనిట్లు స్థాపించే వారికి రుణ సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ర్యాంప్ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణలు అందించామని, 16 ఉద్యమ్ వర్క్‌షాప్‌లు, 13 ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మార్టూరులో రూ.198.4 కోట్లతో జైట్ ఎనర్జీ సోలార్ పీవీ మాడ్యూల్ ప్యానెల్ తయారీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన రుణాలు, పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే బాపట్ల మండలంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు భూమి గుర్తించాలని అధికారులకు ఆదేశించారు.పీఎంఈజీపీ పథకం కింద 118 యూనిట్ల లక్ష్యానికి గాను 141 యూనిట్లకు





రూ.5.80 కోట్ల మార్జిన్ మనీ మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ వై.రామకృష్ణ, ఎల్‌డీఎం శివకృష్ణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, ఏపీఎస్ఎఫ్‌సీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రామాంజనేయులు, ఆర్డీవో గ్లోరియ, ఫ్యాప్సియా రాష్ట్ర సీనియర్ సభ్యులు భక్తవత్సలం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ జన్మదిన వేడుకలు





**తెలుగుదేశం పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్, మజ్జిగ పంపిణీ కార్యక్రమం.**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు(ప్రజా జ్యోతి )ప్రతినిధి. బోర శివారెడ్డి.** పిఠాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ జన్మదిన వేడుకలు అటు గొల్లప్రోలు ఇటు నియోజవర్గ వ్యాప్తంగా వాడ వాడలా అత్యంత ఘనంగా జరిగాయి. పిఠాపురం నియోజకవర్గ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి, నిరంతరం ప్రజల గుండెల్లో నిలిచిన ప్రజానాయకుడు , పదవులు ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతం. నమ్మకానికి కేరాఫ్ అడ్రస్. నియోజవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుండే ధైర్యం వర్మ. కోవిడ్ సమయంలో, మరియు వరదల వంటి విపత్కర పరిస్థితుల్లో సొంత నిధులతో వేలాది కుటుంబాలకు నిత్యవసరాలు అందించి ఉదారత చాటుకున్నారు. ఇటీవల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం, కూటమి విజయం కోసం తన వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి అంకితభావంతో పనిచేసి ఐ కమాండ్ దృష్టిలో రియల్ హీరోగా నిలిచారు.మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కు గొల్లప్రోలు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు శుభాకాంక్షలు తెలియజేస్తూ. గొల్లప్రోలు టిడిపి కార్యాలయం వద్ద భారీ కటింగ్, మజ్జిగ పంపిణీ , ఏర్పాటు చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేరుగాంచిన వర్మ పుట్టినరోజును పురస్కరించుకొని. గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు దివ్యాంగుల చేతల మీదుగా కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు ఆత్మీయంగా స్వీట్లు తినిపించుకున్నారు. ప్రస్తుతం వేసవి తీవ్రతను , ఎండలను దృష్టిలో ఉంచుకొని పుట్టినరోజు వేడుకలో భాగంగా సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వేడుకలకు విచ్చేసిన ప్రజలకు, బాటసారులకు , వాహనాదారులకు, అభిమానులకు పెద్ద ఎత్తున చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఎండ వేడి నుంచి ఉపమాసం కలిగించేలా చేసిన ఈ కార్యక్రమం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ వర్మ ఎల్లప్పుడు ప్రజాసేవలో ముందుంటారని , ఆయన నాయకత్వం నియోజవర్గానికి ఎంతో అవసరమని , ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం దివ్యాంగుల సంఘం నాయకుడు ఉలవశెట్టి శ్రీను మాట్లాడుతూ. సాధారణంగా ఎన్నికలవేళ దివ్యాంగులను వాడుకుని వదిలేసే రోజుల్లో, గుండ్ర సుబ్బారావు తమను గుర్తించి, ఎంతో గౌరవంగా కుర్చీలో కూర్చోబెట్టి ఈ వేడుకల్లో భాగస్వాములను చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల తరపున వర్మకు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గొల్లప్రోలు పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో అనంతరం అన్నా క్యాంటీన్ వద్ద ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రజలకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు . ఆయన దగ్గరుండి నేరుగా ప్రజలకు భోజనం వడ్డించారు. అక్కడ ప్రజలను ఆహారం గురించి ఎలా ఉందో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, వార్డ్ కౌన్సిలర్లు, టిడిపి సీనియర్ నాయకులు, ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీసర్వే పారదర్శకంగా జరగాలి

**సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్**

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి మే 15** బ్రహ్మంగారి మఠం మండలంలోని సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలో జరుగుతున్న రీసర్వే పారదర్శకంగా జరగాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూబ్రహ్మంగారిమఠం మండలంలో సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలో గత వారం రోజులుగా జరుగుతున్న రీసర్వేలో అవకతవకలు జరుగుతున్నాయని, అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులకు అనుకూలంగా రి సర్వే అధికారులు పనిచేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఆరోపణలకు తావివ్వకుండా రీసర్వే అధికారులు భూ హక్కుదారులకు ఆ భూమి చెందేలా రిసర్వేలో గుర్తించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 నుండి 2026వ సంవత్సరం వరకు బ్రహ్మంగారి మఠం మండలంలో వేల ఎకరాలు భూ ఆక్రమణలు జరిగాయని, ఈ ఆక్రమణలు రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరగడం దురదృష్టకరం అని ఆయన అన్నారు. ఈ ఆక్రమణలను బహిర్గతం చేయడానికి 2025 సెప్టెంబర్ లో మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు గోల్డెన్ సర్వే పేరుతో మండలం మొత్తం మీద ఎంత భూమి కబ్జా అయింది ఎన్ని ఎకరాలు హక్కుదారుల చేతిలో ఉంది. సర్వే చేపించడం జరిగింది. అయితే ఆ సర్వేలో భూమిని అయితే గుర్తించారు. గాని ఆ భూమి ఎంతమంది హక్కుదారులకు ఇచ్చారు. ఎంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని రిపోర్టు ఇంతవరకు ఎక్కడ బయట బహిర్గతం చేయకపోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. గోల్డెన్ సర్వే పేరుతో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఖాళీలు ఉన్నాయని కేవలం రాజకీయ పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చినట్లుగా



గోల్డెన్ సర్వే తరువాత అధిక సంఖ్యలో భూకబ్జాలు జరిగాయని ఎక్కడ కూడా భూకబ్జాలను అరికట్టడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. ఇంతకీ గోల్డెన్ సర్వే ఏమైంది గోల్డెన్ సర్వే పేరుతో అధికారులు కాలయాపన చేసి మూడు నెలలపాటు విధులకు దుమ్మా కొడుతూ సర్వేల పేరుతో బయట తిరుగుతూ ప్రభుత్వ నిధులు కూడా దుర్వినియోగం చేశారని ఆయన దుయ్యబట్టారు. సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలో చీటీపాయ, సోమిరెడ్డి పల్లె ఆర్ అండ్ ఆర్, ఓబుల్ రాజు పల్లి ఆర్ అండ్ ఆర్,, కొండుగారి పల్లె తిప్ప, నరసన్నపల్లె పొలము అదేవిధంగా వంకలు వాగులు ఇవన్నీ కూడా భారీ మొత్తంలో ఆక్రమణలు జరిగాయని, ఈ రీ సర్వేలో ఆక్రమణలు గుర్తించి హక్కుదారులకు భూములు ఇచ్చేలా రీసర్వే అధికారులు మరియు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కబ్జాదారుల చేతుల్లో వందల ఎకరాలు ఉన్నప్పటికీ రెవిన్యూ అడధికారులు వారి వైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని ఆయన పేర్కొన్నారు. చుక్కల భూములు వాగు పోరంబోకు మునక ప్రాంతం భూములు ఇవన్నీ కూడా ప్రభుత్వ ఆధీనంలోని భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి. అదేవిధంగా వ్యక్తులకు ఇచ్చిన భూములపై కబ్జాదారుల నుండి ఆ భూమిని కాపాడి భూ హక్కుదారులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## బాలుడి కిడ్నాప్ కేసులో నిందితుడికి ఉరి శిక్ష

**పోలీస్, ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించిన సీపీ సజ్జనార్**

**హైదరాబాద్ :** సనత్నగర్ బాలుడి దారుణ హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష పడేలా పకడ్బందీగా ఆధారాలు సేకరించి, కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన పోలీస్, ప్రాసిక్యూషన్ బృందాన్ని నగర పోలీసు కమిషనర్ వి సి సజ్జనార్ సన్మానించారు. ఈ శిక్ష ఖరారులో కీలక పాత్ర పోషించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.వి. రామకృష్ణారావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ముత్తు యాదవ్, సనత్ నగర్ ఎస్హెచ్ఓ అశోక్, ఎస్ఐ అబ్దుల్ హయ్యుమ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శేఖర్లను అభినందించారు. నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఈ ఉరిశిక్ష తీర్పు మరోసారి నిరూపించింది. ఇలాంటి పాశవిక చర్యలకు పాల్పడే వారికి ఈ తీర్పు ఒక బలమైన హెచ్చరిక. 'ఇన్వెస్టిగేషన్ మానిటరింగ్ సెల్' ద్వారా ప్రతి కేసును పర్యవేక్షిస్తూ బాధితులకు అండగా ఉంటామని అయన అన్నారు. 2023 ఏప్రిల్లో జరిగిన ఈ ఘాతుకం సమాజం తలదించుకునేలా చేసింది. కేవలం ?1 లక్ష అప్పు తిరిగి చెల్లించలేదనే కోపంతో, నిందితుడు ఇమ్రాన్ అలీ ఖాన్ 8 ఏళ్ల బాలుడిని కిడ్నాప్ చేశాడు. తన నివాసంలోనే ఆ పసివాడిని అత్యంత క్రూరంగా గొంతు నులిమి చంపేశాడు. నేరం చేసిన అనంతరం, నిందితుడు తన స్నేహితుడు రఫీక్ సాయంతో మృతదేహాన్ని ఒక బకెట్లో కుక్కి, సాక్ష్యాధారాలు దొరకకుండా సమీపంలోని నాలాలో పడేశాడు. ప్రధాన నిందితుడు ఇమ్రాన్ అలీ ఖాన్ కు ఉరి శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధించింది. అలాగే కిడ్నాప్ కింద యావజ్జీవ శిక్ష, సాక్ష్యాధారాల ధ్వంసం కేసులో మరో 7 ఏళ్ల కఠిన కారాగార శిక్షను ఖరారు చేసింది. రెండో నిందితుడైన మహమ్మద్ రఫీక్కు సాక్ష్యాధారాలు ధ్వంసం చేసినందుకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశంలో ప్రస్తావించారు. ఉద్యోగులకు సంబంధించి పి.ఆర్.సి నివేదిక, హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సర్వీస్ అంశాలు, ఉద్యోగుల బదిలీలు, 317 జి ఒ బదిలీలు, ఇతర అంశాలను సమావేశంలో చర్చించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా డిజిటల్ హెల్త్ కార్డులను లాంఛనంగా ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సమావేశంలో ప్రస్తావించిన ఆర్థికేతర అంశాలను వీలైనంత మేరకు పరిష్కరించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. పి.ఆర్.సికి సంబంధించి వీలైనంత త్వరలో తెప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, ఆ దిశలో కమిషన్ కూడా తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలో, డైరెక్టరేట్ స్థాయిల్లో కూడా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ లను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఆధునీక టెక్నాలజీని వినియోగించుకొని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వివిధ సంఘాల నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ మహేశ్ దత్ ఎక్కా, సవ్యసాచిఘోష్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు, టిఎన్ జిఒ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టిజిఒ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## పోలీసు వాహనాల పాత విడిభాగాల వేలానికి విశేష స్పందన

**వరంగల్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు వాహనాల పాత విడిభాగాలకు (స్క్రాప్) సంబంధించి శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అడిషనల్ డీసీపీ సురేష్ కుమార్ ఎస్. బి ఏసీపీ జితేందర్ రెడ్డి, ఆర్. ఐ శ్రీధర్ మరియు ఇతర పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగింది. ఈ వేలానికి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు హైదరాబాద్‌కు చెందిన పాత సామాను (స్క్రాప్) వ్యాపారస్తులు తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు

## ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**ఇల్లంతకుంట, బోయినిపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల :** కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లుల్లో ఉన్న వాహనాలు అన్ లోడింగ్ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలోని రాజరాజేశ్వర రైస్ మిల్, రహీంఖాన్ పేట గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం, పొత్తూరు, బోయినిపల్లి మండలం మాన్వాడ, కొదురుపాక, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు వేగవంతంగా తరలించాలని, సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుని సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అందుబాటులో నిరుపయోగంగా ఉన్న గోదాములు వినియోగంలోకి తీసుకువచ్చి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మిల్లుల్లో హమాలీల సంఖ్య పెంచుకుని వాహనాల్లోని ధాన్యం బస్తాలను వేగంగా అన్ లోడింగ్ చేయాలని సూచించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం లక్కీడ్రా

**సిద్దిపేట :** బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ప్రక్రియ లో చేరే విద్యార్థులకు సంబంధించి లక్కీ డ్రా ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి నేతృత్వంలో జరిగింది. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఎస్టీ విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో 3 వ తరగతిలో మొత్తం 5 సీట్లు ఉండగా 3 మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని వారికి నేరుగా సర్టిఫికెట్ వెరిఫై చేసి 3 తరగతిలో అడ్మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.5వ తరగతిలో మొత్తం 3 సీట్లు ఉండగా 5 దరఖాస్తు చేసుకోగా వీరికి లక్కీ డ్రా ద్వారా 3 గురిలో ఒక బాలిక ఇద్దరు బాలురనీ ఎంపిక చేశారు. ఒకరిని రిజర్వ్ లో ఎంపిక చేశారు. ఇందులో ఎంపికైన ఎస్టీ విద్యార్థులకు సర్టిఫికెట వెరిఫై చేసి సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఆయా తరగతులలో విద్యను అభ్యసిస్తారని తెలిపారు.

# మహాకాళిలో రోహిత్ సరాఫ్



బుల్లితెర ధారావాహికలతో పాటు పలు విజయవంతమైన చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఉత్తరాది యువతలో క్రేజ్ సంపాదించుకున్నారు రోహిత్ సరాఫ్. తాజాగా ఆయన డివోషనల్ ఫాంటసీ థ్రిల్లర్ 'మహాకాళి'లో కీలక పాత్ర పోషిస్తున్నారు. పూజా కొల్లూరు దర్శకత్వంలో 'హను-మాన్'ఫేం ప్రశాంత్‌వర్మ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నిర్మాణ దశలోనే ఆసక్తిని రేకెత్తిస్తున్నది. అక్షయ్‌ఖన్నా, భూమిశెట్టి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా భారతీయ ఆధ్యాత్మిక, పౌరాణిక మూలాలతో ముడిపడిన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. ఇందులో రోహిత్ సరాఫ్ పాల్గొంటున్నారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తన సోషల్‌మీడియా ఖాతాలో ఓ పోస్టర్‌ను పంచుకున్నారు.

# రామ్ బుజ్జి మైదానంలో అడుగుపెడితే!



అగ్ర కథానాయకుడు రామ్‌చరణ్ నటిస్తున్న పానిండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. పానిండియా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే విజువల్ వండర్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. వెంకట సతీశ్ కిలారు నిర్మాత. ఈ నెల 18న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని ముంబయిలో ఘనంగా విడుదల చేయనున్నారు. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది.వీశీజఱవం ఈ నేపథ్యంలో ఇందులో 'మీర్జాపూర్'ఫేం దివ్యేందుశర్మ పోషిస్తున్న 'రామ్ బుజ్జి' పాత్రను పరిచయం చేస్తూ ఓ వీడియోను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. క్రికెట్ మైదానంలో రామ్‌బుజ్జి ఎంట్రీ ఇచ్చిన తీరు, అతని బాడీ లాంగ్వేజ్, రగ్గ్‌డ్ యాటిట్యూడ్.. ఇవన్నీ పాత్రలోని ఇంటెన్సిటీని, కథలోని ప్రాముఖ్యతను ఆవిష్కరిస్తున్నాయి. జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రానికి కెమెరా: రత్నవేలు, సంగీతం: ఏఆర్ రెహమాన్, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.





# 'పెద్ది' ప్రమోషన్లకు జాన్వీ దూరం .. ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన ప్రచారం!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ లెజెండరీ నటి శ్రీదేవి వారసురాలిగా సినీ రంగంలోకి అడుగుపెట్టి మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ, ఇప్పటివరకు భారీ కమర్షియల్ విజయాన్ని మాత్రం అందుకోలేకపోయింది. బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించిన జాన్వీ, ఇప్పుడు తన ఫోకస్‌ను తెలుగు సినిమాలపై ఎక్కువగా కేంద్రీకరిస్తోంది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ పెద్ది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న ఈ భారీ పాన్ ఇండియా స్పోర్ట్స్ డ్రామాలో జాన్వీ గ్రామీణ యువతిగా కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్‌లలో ఆమె లుక్‌కు మంచి స్పందన లభించింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఓ ప్రముఖ దినపత్రిక ప్రచురించిన కథనం ప్రకారం, జాన్వీ కపూర్ 'పెద్ది' ప్రమోషన్లకు పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకుందనే ప్రచారం జరుగుతోంది. భారీ రెమ్యూనరేషన్ కారణంగానే ఆమె ఈ ప్రాజెక్ట్‌కు అంగీకరించిందని, సినిమాలో తన పాత్రకు అంత ప్రాధాన్యత లేదనే భావనతో ప్రమోషన్లలో పాల్గొనాలనే ఆసక్తి చూపడం లేదని ఆ కథనం పేర్కొంది. అయితే ఈ వార్తలపై చిత్ర యూనిట్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ ఈ ప్రచారం నిజమైతే, అది జాన్వీ కెరీర్‌పై ప్రభావం చూపే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే 'పెద్ది' వంటి భారీ పాన్ ఇండియా చిత్రంతో ఆమెకు దక్షిణాదిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా మరింత గుర్తింపు దక్కే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకుల్లో బలమైన మార్కెట్‌ను సంపాదించుకోవడానికి ఈ సినిమా కీలకంగా మారనుంది. ప్రస్తుతం జాన్వీ చేతిలో పెద్దగా హై-ప్రొఫైల్ ప్రాజెక్టులు లేని నేపథ్యంలో, 'పెద్ది' విజయం ఆమెకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలను తెచ్చిపెట్టే అవకాశముంది. అందుకే ఈ సినిమా ప్రమోషన్లలో చురుకుగా పాల్గొనడం ఆమె కెరీర్‌కు ప్లస్ అవుతుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా రిలీజ్ సమయం దగ్గరపడుతున్న కొద్దీ హైప్ మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జాన్వీ చివరకు ప్రమోషన్లలో పాల్గొంటుందా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

# గంగానదిలో అండర్ వాటర్ సీక్వెన్స్?

అగ్ర హీరో మహేశ్‌బాబు, దిగ్గర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ 'వారణాసి' చిత్రం దేశంలో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లో మొదటి స్థానంలో ఉంటుంది. ప్రస్తుతం ఈ సినిమాలోని భారీ అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ని కాశీలో చిత్రీకరిస్తున్నారు దర్శకుడు రాజమౌళి. నిజానికి ఈ సన్నివేశాలను హైదరాబాద్‌లోనే షూట్ చేయాలనుకున్నారాయన. గగన్‌పహాడ్ పరిసరాల్లో ఇందుకోసం ఓ భారీ కొలను కూడా నిర్మించారు. దీనికోసం దాదాపు 150 ట్యాంకర్ల నీళ్లు అవసరం కావడంతో జలమండలికి నిర్మాతలు లేఖ రాశారు. వేసవి కావడం చేత అంత నీరు ఇవ్వలేమంటూ ప్రభుత్వం 'వారణాసి' యూనిట్‌కి షాకిచ్చింది. దాంతో షూటింగ్‌ని కాశీకి షిఫ్ట్ చేశారు రాజమౌళి. అక్కడి గంగానదిలోనే అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ సీక్వెన్స్ సినిమా హైలైట్స్‌లో ఒకటిగా నిలుస్తుందని సమాచారం.వీశీజఱవం ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్ర పోషిస్తున్న విషయం విదితమే. ఈ చిత్రానికి కథ: వి.విజయేంద్రప్రసాద్, ఎస్ఎస్ కాంచి, మాటలు: దేవ కట్టా, కెమెరా: పీఎస్ విందా, సంగీతం: ఎంఎం కీరవాణి, నిర్మాతలు: కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ, నిర్మాణం: శ్రీదుర్గా ఆర్ట్స్.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,